# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 24, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి సీతక్క



2లో..

నకిలీ మొక్కజొన్న విత్తనాల కుంభకోణంపై మంత్రి తుమ్మల ఆరా...

జివర్తి కక్కుర్తితో.. బ్రాండ్ మొక్కజొన్న సాగు రైతుల కుదేల్...

బహుళ జాతి కంపెనీల పేరుతో ఏజెన్సీలో బడా మోసానికి జివర్తి బడాస్కెచ్..

జివర్తి బ్రాండ్ నకిలీ మొక్కజొన్న విత్తనాలు దందాపై కలెక్టర్ సీరియస్...

బ్రాండ్ మొక్కజొన్న దందాపై విచారణ జరపాలని ఆర్డీవో, వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు...

ఏజెన్సీ చట్టాల వలన రైతులతో అగ్రిమెంటు చేయలేకపోయామన్న జివర్తి..

ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా భూముల కొనుగోలు ఎలా చేసారనీ జివర్తి బ్రాండ్‌ను ప్రశ్నిస్తున్న గిరిజన సంఘాలు...

జివర్తి మాటే బ్రాండ్ అంటూ గిరిజన రైతులకు కోట్ల రూపాయల కుచ్చుటోపీ..

తెరపైకి మరో మాయగాడు మన్యం..

హైటెక్ మొక్కజొన్న దందా...



# జివర్తి పునాది కదిలింది



2లో..

వార్త ఎఫెక్ట్

ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాత వార్త : వాజేడు, వెంకటాపురం మండలాలలో గడచిన కొద్ది రోజులుగా జివర్తి బ్రాండ్ మొక్కజొన్న విత్తనాలతో మొక్కజొన్న సాగు చేసి ఆర్థికంగా నష్టపోయి కన్నీటి పర్యంతమవుతున్న గిరిజన రైతుల గోడుపై వార్త శీర్షిక వరుస కథనాలపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ దృష్టి సారించారు. దీనితో 'జివర్తి' పునాదులు కదులు తున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఆదివాసి నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన రైతుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ ముందడుగు వేశారు. ఆర్డీవో, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నకిలీ మొక్కజొన్న బ్రాండ్ విత్తనాల సాగుతో నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని, రైతులకు విత్తనాలు అందజేసిన ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించి,వీలైనంత త్వరగా రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్టు సమాచారం. ఈ క్రమంలో బహుళ జాతి కంపెనీల బ్రాండ్ మొక్కజొన్న సాగులో రైతులతో కుదుర్చుకున్న ఒప్పంద పత్రం ఎక్కడ అని ప్రశ్నించిన రైతులను, రైతు సమస్యలపై స్పందించిన నాయకులపై అధికారుల దగ్గర రైతులను ప్రజా సంఘాల నాయకుల వ్యక్తిత్వం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నట్టు తెలుస్తోంది.



# హత్య కేసును ఛేదించిన పోలీసులు

3లో..

రాజలింగమూర్తి హత్య కేసులో 10 మంది..!

ఏడుగురి అరెస్ట్..

పరారీలో ముగ్గురు..!?.

ఏ8 గా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు

భూ తగాదాలే హత్యకు కారణం..?

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

## వరి వేయొద్దంటే...
# కాంగ్రెస్ కూడా వద్దు




2లో..

హన్మకొండ బ్యూరో,(ప్రభాత వార్త) : తెలంగాణలో వరి పంట వేయొద్దని కాంగ్రెస్ చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వర్షాలు పుష్కలంగా పడి నదుల్లో నీళ్లున్నా... కాంగ్రెస్ చేతగానితనంవల్ల ఆ నీళ్ల వాడుకోలేకపోయారని మండిపడ్డారు. క్రిష్ణా నీటిని ఏపీకి కట్టబెట్టడంవల్ల దక్షిణ తెలంగాణ, కాళేశ్వరం ప్రాజెక్టును నాశనం చేయడంవల్ల నీళ్ల లేక ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతోందన్నారు. కాంగ్రెస్ వల్ల నష్టపోతున్న రాష్ట్ర రైతులంతా ... వరి పంట వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తమకొద్దు అని నినదిస్తున్నారని చెప్పారు. మేధావులైన గ్రాడ్యుయేట్, టీచర్ ఓట్లర్లంతా ప్రజలు పడుతున్న బాధలను అర్థం చేసుకుని కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని కోరారు.

పుష్కలంగా వర్షాలు పడ్డా పంటలు ఎండబెడుతూ రైతుల పొట్ట కొడతారా?

పక్క రాష్ట్రాలకు నీళ్లు కట్టబెడుతూ దక్షిణ తెలంగాణను ఎడారి చేస్తున్నారు

నమ్మి ఓటేస్తే 14 నెలల కాంగ్రెస్ పాలనలో ఏం ఒరిగింది?

ఉద్యోగులకు 12 లక్షల 75 వేల ఐటీ మినహాయింపు ఇచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానిదే కేంద్ర మంత్రి బండి సంజయ్

## తాడిచెర్లలో
# ఆవును చంపిన పులి?



2లో..

### భయాందోళనలో గ్రామస్తులు

మల్హార్ రావు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో గల కాపురం చెరువు పరిసర ప్రాంతాలలో ఆదివారం ఉదయం పులి సంచరించినట్లు గ్రామస్తులు భావిస్తున్నారు. ఆదివారం ఉదయం కాపురం ఖిల్లా ప్రాంతంలో అవును చంపిన ఆనవాళ్లు గమనించిన గ్రామస్తులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.

# జివర్తి పునాది కదిలింది

**మొదటిపేజీ తరువాయి**

**కలెక్టర్ ఆదేశాలతో జివర్తి బ్రాండ్ నకిలీ మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్లలో వణుకు...**

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం ఆర్డీవో, వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన సమావేశానికి ఉరుకుల పరుగుల మీద బ్రాండ్ మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్లు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆర్డీవో, వ్యవసాయశాఖ అధికారులు బ్రాండ్ మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్గనైజర్లు తాము మొక్కజొన్న విత్తనాలు అందజేసిన రైతులకు, తమకు(ఆర్గనైజర్లకు) మధ్య ఎటువంటి ఒప్పంద పత్రం లేదని తెలిపినట్టు సమాచారం. ఒప్పంద పత్రం లేకుండా బ్రాండ్ మొక్కజొన్న విత్తనాల సాగుకి రైతులకు ఎలా అందజేశారని అధికారులు ప్రశ్నించగా... దానికి సమాధానంగా జివర్తి అండ్ టిమ్ ఏజెన్సీ చట్టాల ఉన్నందువలన ఏజెన్సీ ప్రాంతంలో రైతులకు అగ్రిమెంట్ ఇవ్వడం కుదరదలేదని అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. నకిలీ మొక్కజొన్న బ్రాండ్ విత్తనాలతో రైతులను మోసం చేసినట్లు తేలితే, నకిలీ మొక్కజొన్న బ్రాండ్ విత్తనాల పంపిణీదారులపై పీడీ యాక్ట్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులు ఆదేశించినట్లు వినికిడి.

**బహుళ జాతి కంపెనీలతో.. జివర్తి బ్రాండ్ చీకటి ఒప్పందాల చిట్టా ఎక్కడ...?**

బహుళ జాతి కంపెనీల లొసుగులను అడ్డం పెట్టుకొని, ఏజెన్సీ చట్టాలను బహుళ జాతి కంపెనీల ప్రతినిధులకు బూచిగా చూపిస్తూ

జివర్తి బ్రాండ్ చేస్తున్న నకిలీ మొక్కజొన్న విత్తనాలు దందా ఎపిసోడ్ మంచి రసకందాయంలో పడింది. రైతుల పేరు వేల ఎకరాలలో జివర్తి బ్రాండ్ పేరు మీదనే విత్తనాల కంపెనీలతో లావాదేవీలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా బహుళ జాతి కంపెనీలతో జివర్తి అండ్ టిమ్ చీకటి ఒప్పందంతో రైతులను నట్టేట ముంచుతూ కొన్ని సంవత్సరాలుగా గోదావరి పరివహక ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం మండల ప్రాంతాలలో ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల నష్టపరిహారం కాజేస్తున్నట్టు తెలుస్తోంది. కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న ఈ విత్తన ఉత్పత్తి దందాలో అధిక లబ్ధి పొందింది జివర్తి బ్రాండ్ అండ్ టిమ్ అని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలతో తెలుస్తుంది. ఈ క్రమంలో ఔత్సాహిక గిరిజన యువకులు మన్యంలో బహుళ జాతి కంపెనీలతో.. జివర్తి బ్రాండ్ చీకటి ఒప్పందాల చిట్టా ఎక్కడ...? అని ప్రశ్నిస్తున్నారు.



**నేనే ఓ బ్రాండ్..మా మాటే బ్రాండ్...**

నకిలీ మొక్కజొన్న విత్తనాలు సాగుతూ నష్టపోయిన రైతులకు పక్షాన కలెక్టర్ ఉన్నతాధికారులను విచారణకు ఆదేశించిన క్రమంలో బ్రాండ్ నకిలీ మొక్కజొన్న విత్తనాల పంపిణీదారు జివర్తి పలువురు దగ్గర... వ్యవసాయశాఖ మంత్రి మావాడే అంటూ... మన్యంలో నా మాటే శాసనం అంటూ... మా బ్రాండ్ మొక్కజొన్న దందాకు అడ్డే లేదంటూ... నేనే ఓ బ్రాండ్..మా మాటే బ్రాండ్.. అంటూ వెంకటాపురం (నూగూరు) మండలంలో రాజకీయ దళారి జివర్తి బ్రాండ్ మాటలు వెంకటాపురం(నూగూర్)లో చక్కర్లు కొడుతున్నాయి. అమాయక రైతుల గోసపుచ్చుకుంటూ మన్యంలో బరితెగించిన జివర్తి బ్రాండ్ తన స్వలాభం కోసం వ్యవసాయ శాఖ మంత్రి పేరును బదనాం చేస్తూ మచ్చ లేని వ్యవసాయశాఖ మంత్రికే ..మచ్చ తెస్తున్న బాండ్ మొక్కజొన్న ఏజెంట్ జివర్తి బ్రాండ్ నకిలీ విత్తనాల దందాపై వ్యవసాయ శాఖ మంత్రి దృష్టి సారించాలనీ రైతులు మొరపెట్టుకుంటున్నారు. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న ఈ దందాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి సారిస్తే తప్ప వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం ప్రాంతాలలో బ్రాండెడ్ మొక్కజొన్న విత్తనాల సాగుతో నష్టపోతున్న రైతులకు కొంతైనా న్యాయం జరిగే అవకాశం ఉందని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వేడుకుంటున్నారు.





# రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి సీతక్క

**మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలి**

**జిల్లా లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**ఆధ్యాత్మిక శోభతో ఘనంగా శివరాత్రి వేడుకలు**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నీ ఏర్పాట్లు పూర్తి**

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వేంకటాపూర్ మండలం లోని పాలంపేట రామప్ప రామలింగేశ్వర స్వామి నీ దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ నెల 26 నుండి 28 వరకు మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని అదనపు బస్సులు, పారిశుద్ధం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నాం అని భక్తులకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు

**భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు**

జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు లు చేయడం జరుగుతుందని కావున రామప్ప కు పెద్ద ఎత్తున తరలి రావాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్లలో ఆవును చంపిన పులి..?

**మొదటిపేజీ తరువాయి**

దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు చంపబడిన ఆవును మరియు పులి కాలి ముద్రలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పులి సంచారాన్ని ప్రాథమికంగా గుర్తించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా అడవికి వెళ్లే పశువుల కాపరులు, గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# వరి వేయొద్దంటే... కాంగ్రెస్ కూడా వద్దు

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ వచ్చిన బండి సంజయ్ బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయ ఓటర్లతో సమావేశమయ్యారు. బీజేపీ బలపర్చిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంటా రవి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, కొండేటి శ్రీధర్ తదితరులు హాజరైన బండి సంజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కు దొరకక బయటి నుండి అరువు తెచ్చుకున్న వ్యక్తిని పోటీలో నిలిపింది. మరో ఇండిపెండెంట్ అభ్యర్థిని కూడా బరిలో దించింది. ఎవరు గెలిచినా కాంగ్రెస్ లోకి తీసుకుంటారు. కాబట్టి ఓటేసే ముందు టీచర్లు, ఉద్యోగ, పట్టభద్ర ఓటర్లను కోరేదొక్కటే. గ్రాడ్యుయేట్, టీచర్స్, ఎంప్లాయిస్ పక్షాన శాసనమండలిలో గళం విన్పించడంతోపాటు ఆయా సమస్యలపై పోరాడే పార్టీలను మాత్రమే గెలిపించాలని కోరుతున్నా. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ అభ్యర్థిగా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి అని అన్నారు. ఎండాకాలం ఇంకా స్టార్ట్ కాలేదు. అప్పుడే రెండో పంటకు వరి వేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెబుతోంది. వరి పంట వేయొద్దంటే మరి ఏ పంట వేయాలి? గంజాయి ఏమైనా పండించాలా?... ఏ పంట వేయాలనే దానిపై ప్రణాళిక ఉందా? అదేమీ లేకుండా వరి వేయొద్దంటే ఎట్లా? అట్లయితే కాంగ్రెస్ పార్టీ కూడా రైతులకొద్దు. ఇప్పటికే రైతులు అల్లాడుతున్నరు. పంట వేస్తే చేతికొచ్చేదాకా తిప్పలు పడుతున్నరు. ఇంత టెన్షన్ లో ఉన్న రైతులను వరి పంట వేయొద్దంటే ఎట్లా? నీళ్లు లేవని చెప్పడం బాధేస్తోంది. రాష్ట్రంలో ఈసారి పుష్కలంగా వర్షాలు కురిసినయ్. నదులన్నీ నిండా కళకళలాడినయ్. అట్లాంటప్పుడు సరైన ప్లాన్ తో రెండు పంటలకు నీరివ్వాల్సింది పోయి... నీళ్లు లేవని చెప్పడమేంది? నీళ్లు లేవని చెప్పడం కాంగ్రెస్ చేతగానితనమే అన్నారు. క్రిష్ణా నదిలో పుష్కలంగా నీళ్లుంటే.. అప్పనంగా ఏపీకి కట్టబెట్టిరు. ఆనాడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి అదే పనిచేస్తున్నరు. ఇంకా నీళ్లు దోచి పెడుతూనే ఉన్నరు. ఇగ గోదావరి విషయానికొస్తే... కాళేశ్వరం ప్రాజెక్టును 50 శాతం కేసీఆర్ నాశనం చేస్తే... మిగిలిన 50 శాతం కాంగ్రెసోళ్లు చేస్తున్నరు. పంపులతో నీళ్లు తోడే అవకాశం లేకుండా చేశారు. వీళ్లవల్ల అటు దక్షిణ తెలంగాణ, ఇటు ఉత్తర తెలంగాణ నీళ్ళు లేక ఎడారిగా మారుతోంది. ఎండా కాలం రానేలేదు. ఇప్పటికే వేసిన వరి పైరు ఎండిపోయింది. దాదాపు 7 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఇగ ఎండాకాలమొస్తే... పరిస్థితి ఎట్లుంటుదో అర్థం కాలేదు... అటు నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండబెడుతూ, ఇటు వరి వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. యూరియా అందక ఇబ్బంది పడుతున్నారు. ఇదేందని అడిగితే యూరియా పుష్కలంగా ఉంది సార్ అని అధికారులు చెబుతున్నారు. పుష్కలంగా యూరియా ఉంటే రైతులు క్యూలో నిలబడి, ఆధార్ కార్డులు, చెప్పులు లైన్లో ఉంచుతూ, గంటల తరబడి వేచి చూస్తూ యూరియా స్టాక్ లేదని షాపుల యజమానులు చెబితే వెనుదిరిగి ఎందుకు పోతారు?

ఫీజు రీయంబర్స్ మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు గోస పడుతున్నరు అన్నారు. చిన్న చిన్న కాలేజీలు అడుక్కునే పరిస్థితి ఉంది. అప్పులు చేసి విద్యా సంస్థలు నడిపే దుస్తితి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయంబర్స్ మెంట్ మొత్తాన్ని చెల్లిస్తామని చెప్పిన నాయకులు... అదికారంలోకి రాగానే హామీలకు గాలికొదిలేస్తున్నరు. 15 శాతం కమీషన్ ఇస్తే... ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని కొందరు కాంగ్రెస్ నేతలు చెప్పడం సిగ్గు చేటు అన్నారు.

ప్రజల కోసం కొట్లాడింది బీజేపీ. లాఠీదెబ్బలు తిన్నది బీజేపీ. రక్తం చిందించి కాళ్లు చేతులు విరగ్గొట్టుకుంది బీజేపీ. ప్రజల కోసం పోరాడిన బీజేపీని కాదని, ఏనాడూ ఒక్క ఉద్యమం కూడా చేయని కాంగ్రెస్ కు ఓటేయడం వల్ల ఏం ఒరిగిందో ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్ మోసాలతో అల్లాడుతున్న ప్రజల బాధలను, బీజేపీ కార్యకర్తల పోరాటాలను ఒక్కసారి గుర్తు చేసుకోండి. ఆసరా పెన్షన్ల పెంపు లేదు. రైతు భరోసా లేదు. రుణమాఫీ అరకొరే చేశారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ లేదు. టీచర్ల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నయ్. విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. చాక్ పీసులు కొనడానికి కూడా డబ్బుల్లేవ్. ఆఖరిరి ఉద్యోగులు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇవ్వకుండా వేధిస్తోంది. గతేడాది 8 వేల మంది రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలి. పైసల్లేవంటున్నరు. డబ్బులిచ్చే పరిస్థితి లేక ఉద్యోగుల వయోపరిమితిని 65 ఏళ్లు చేయబోతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే. ఆయా సమస్యలపై ముందుండి పోరాడే బాధ్యత మేం తీసుకుంటాం అన్నారు. నేను సూటిగా అడుగుతున్నా. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేస్తే 14 నెలల పాలనలో మీకు ఏమిచ్చింది? 6 గ్యారంటీలను అమలు చేయలేదు. కొత్త రేషన్ కార్డు లేదు. ఒక్క ఇల్లు ఇయ్యలే. ఒక్క కొత్త పెన్షన్ ఇయ్యలే. ఒక్క సమస్యను పరిష్కరించలేదు అన్నారు.

నరేంద్రమోదీ పాలనలో ఏం లాభం జరిగిందో రోజంతా చెప్పగలం. ఉద్యోగులకు 12 లక్షల 75 వేల రూపాయల వరకు ట్యాక్స్ మినహాయింపు ఇచ్చింది. తెలంగాణలోని లక్షలాది మంది ఉద్యోగులు కేంద్ర నిర్ణయంవల్ల లాభపడుతున్నరు. యూపీఏ పాలనలో ఆర్థిక ప్రగతిలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5వ స్థానానికి తీసుకొచ్చినం. మరో రెండేళ్లలో 3వ స్థానంలోకి రాబోతోంది అన్నారు.

రాష్ట్రం ప్రధాన ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తుంది బీజేపీ మాత్రమే. టీచర్ల పక్షాన, ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన పోరాటాలు చేసింది బీజేపీ మాత్రమే. 317 జీవోపై పోరాడితే జైలుకు పంపారు. గ్రూప్ 1 పేపర్ లీకేజీపై పోరాడుతుంటే, హిందీ పేపర్ ను లీక్ చేశానంటూ దొంగ కేసు బనాయించి అర్ధరాత్రి అరెస్ట్ చేసి హన్మకొండ తీసుకొచ్చారు అని అన్నారు. జైలుకు పంపారు. ఉపాధ్యాయుల పక్షాన మేం పోరాడుతుంటే ఏ ఉపాధ్యాయ సంఘం కనీసం స్పందించలేదు. ఉపాధ్యాయులు కష్టాల్లో ఉంటే స్పందించకపోగా, కనీసం సంఘీభావం తెలపని సంఘాలను ఎందుకు నమ్మి ఓటేయాలి అని ప్రశ్నించారు. పైరవీలకే పరిమితమయ్యే నాయకులను నమ్మి ఇంకా మోసపోతారా ఆలోచించండి అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతున్నామని కాంగ్రెస్ కు తెలిసిపోయింది. ఏ సర్వే చూసినా విజయం బీజేపీదేనని తేల్చడంతో ఖంగుతిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తానే స్వయంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో దిగి పైసలు పంచేందుకు సిద్ధమైండు. రేవంత్ కాదు కదా రాహుల్ గాంధీ వచ్చి ప్రచారం చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదు. బీజేపీ విజయం ఖాయమైంది అని అన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

**రాజలింగమూర్తి హత్య కేసులో 10 మంది..!**
**ఏడుగురి అరెస్ట్.. పరారీలో ముగ్గురు.!?.**
**ఏ8 గా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు**
**భూ తగాదాలే హత్యకు కారణం..?**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు చేధించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య కేసులో పది మందిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నాగవెల్లి రాజలింగమూర్తిని హత్య చేసిన ఘటనలో 10మందిపై కేసు నమోదు కాగా, 7 గురు రేణికుంట్ల సంజీవ్ (36), పింగిలి



సెమంత్(22), మోరే కుమార్(35), కొత్తూరు కిరణ్(38), రేణికుంట్ల కొమురయ్య(60), దాసరపు కృష్ణ(45), రేణికుంట్ల సాంబయ్య (65)ను అరెస్టు చేశామని వెల్లడించారు. అలాగే మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు(44), పుల్ల నరేష్(32), పుల్ల సురేష్(35) పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ హత్యకు సహకరించి పరారీలో ఉన్న ముగ్గురిని కూడా అరెస్టు చేయడం జరుగుతుందని అన్నారు. అయితే భూమి విషయంలో తలెత్తిన తగాదాతో నిందితులు రాజలింగమూర్తిని కత్తులు, ఇనుపరాడ్లతో హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు ఏ1 సంజీవ్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఎకరం భూమి విషయంలో తగాధ నడుస్తుంది. మోసపూరితంగా ఆ భూమి నుండి తన పేరు మీదికి కొంత భాగాన్ని రాజలింగం అక్రమంగా రాయించుకున్నాడని కక్ష పెంచుకొని వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో తరచుగా రాజలింగమూర్తిని చంపేస్తానని తన భూమి మనకు దక్కుతుందని చెప్పాడు. అందుకోసం సరైన సమయం కోసం వేచి చూస్తున్నానని తన సమీప బంధువులతో చర్చించాడు. ఈ విషయంలో సహకరిస్తే ఆ భూమి నుండి మనందరం పంచుకుందామని ఒప్పందం కుదుర్చుకున్నారు. రాజలింగాన్ని చంపాలన్న తన ప్రణాళికని గతంలో మునిసిపల్ వైస్ చైర్మన్ గా పనిచేసిన కొత్త హరిబాబు దగ్గరికి వెళ్లి వివరించగా ఆ నా కొడుకును చంపేయరా బేయిల్ ఖర్చులు మిగతావి ఏమైనా ఉన్న నేను చూసుకుంటానని అన్నాడు. లాయర్ సంజీవరెడ్డి చనిపోయాక వీడు నా వెంట పడుతున్నాడు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర భూమిని నాకు కూడా రాకుండా చేయాలని చూస్తున్నాడని చెప్పాడు. రాజలింగమూర్తిని ఎట్లాగైనా చంపేయాలని దాదాపు రెండు నెలల క్రితం రేణిగుంట్ల సంజీవ్, మోరే కుమారులు ఇద్దరు కలిసి వరంగల్ లోని కాశిబుగ్గ ప్రాంతంలో రెండు కత్తులు ఒక రాడు కొనుగోలు చేసి వాటిని తీసుకొచ్చి సంజీవ్ ఇంటిదగ్గర దాచి పెట్టారు. ఈనెల 19 న సంజీవ్ కోర్టుకు పేసికి వెళ్లి అక్కడ రాజలింగం మూర్తి కూడా కనబడ్డాడు. ఈరోజు ఎలాగైనా రాజలింగమూర్తిని చంపుదామని వారికి చెప్పాడు. అందుకోసం దాసారపు కృష్ణ నరేష్ లకు రాజలింగమూర్తి కదలికలను గమనించి వెంటవస్తు మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా సంజీవ్ వారిని కోరాడు. సంజీవ్, కొత్తూరు కిరణ్, మోరే కుమార్, బబ్లు ఈ నలుగురు ఇంటిదగ్గర దాచిన కత్తులు రాడు తీసుకొని వచ్చి మృతుని ఇంటి సమీపంలో కాపుకాసి రాజలింగ మూర్తిని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీ క్రాస్ మీద సాయంత్రం 6:45 గంటల ప్రాంతంలో అంబేద్కర్ సెంటర్ నుండి కేర్ మెడికల్ షాప్ నుండి మోటార్ సైకిల్ మీద బయలుదేరిన తన ఇంటికి వెళ్తుండగా ఇదే విషయాన్ని దాసరపు కృష్ణ సంజీవ్ కు మిగతా వాళ్లకు తెలిపాడు. రాజలింగమూర్తి తన ఇంటికి సమీపంలో చేరి టర్నింగ్ వద్దకు రాగానే ఒకసారిగా బండికి అడ్డం తిరిగి కల్లలో కారం చల్లి అకస్మాత్తుగా దాడి చేసి వారి వెంట తెచ్చుకున్న కత్తులు ఇనుపరాడుతో విచక్షణ రహితంగా దాడి చేసి పొట్ట భాగంలో కత్తులతో పొడిచి తీవ్ర గాయాలతో రాజలింగమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్పీ వివరించారు. రాజలింగమూర్తి చనిపోయాడని నిర్ధారించుకొని వెంటనే అక్కడనుండి నలుగురు వచ్చినటువంటి మోటార్ సైకిల్ పైన పరారు అయ్యారని అన్నారు. ఒకే బైక్ పై 5 ఇంక్లైన్ రోడ్డు ద్వారా పరకాల వైపు పారిపోతూ శ్యామ్ నగర్ స్టేజి వద్ద చేరుకున్నారని, అక్కడ తన సమీప బంధువైన కలువల శ్రీనివాస్ ఆగి ఉండడాన్ని గమనించి తన వద్దకు వెళ్లి తన ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని ఇంటికి కాల్ చేసుకోవాలని శ్రీనివాస్ ఫోన్ తీసుకొని కొత్త హరిబాబుకు కాల్ చేసి అనుకున్న ప్రకారం పని పూర్తి చేశామని డబ్బులు పంపమని అడిగినట్లుగా పోలీస్ ఇన్వెస్టిగేషన్లో వెల్లడైనట్లు ఎస్పీ వివరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఫైవ్ ఇంక్లైన్ చెక్ పోస్ట్ వద్ద సాయంత్రం 6: 30 గంటలకు అందరూ కలుసుకొని డబ్బులు సమకూర్చుకొని పోలీసు వారికి దొరకకుండా పారిపోదామని మాట్లాడుకొనుచుండగా నమ్మదగిన సమాచారం మేరకు వారందరినీ పట్టుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పేర్కొన్నారు. నిందితుల నుండి నేరానికి ఉపయోగించిన 2కత్తులు,1 రాడు,7 మొబైల్ లని, 5 ద్విచక్ర వాహనాలను రక్తపు మరకల బట్టలను స్వాధీనం పరుచుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేదించిన భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ నేతృత్వంలో పోలీస్ బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో ఈ సమావేశంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, చిట్యాల సిఐ మల్లేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి గణపురం, రేగొండ, టేకుమట్ల ఎస్సైలు సాంబమూర్తి, రమేష్, అశోక్, సందీప్, సుధాకర్, రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాపయ్యపేటలో ఎమ్మెల్యే దొంతి విస్తృత పర్యటన

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు గ్రామంలోని కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ దేవాలయం నిర్మాణ పనులకు భూమి పూజ చేపట్టారు. అలాగే గ్రామ సమీపంలోని పాకాల వట్టెవాగును సందర్శించారు. గతంలో నిర్మాణం చేపట్టిన సుద్దరేవుల ఆనకట్టను పరిశీలించారు. కాగా ఈ ప్రాంతంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. కాగా రైతుల సంక్షేమం కోసం బ్రిడ్జి లైన్ ఏర్పాటు చేసేందుకు హామి ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇవే కాకుండా పాపయ్యపేట ప్రాంతంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు వంటి అనేక విషయాలను స్థానికులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నియోజకవర్గ నాయకులు, జిల్లా, మండల బ్లాక్ గ్రామస్థాయి బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుందర్‌రాజ్‌యాదవ్ గెలుపు కోసం మెపా ముమ్మర ప్రచారం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*



నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదాన్ని బలపరిచి సుందర్‌రాజ్‌యాదవ్ గెలుపు కోసం చెన్నారావుపేట మండల కేంద్రంలో మేపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ఆధ్వర్యంలో మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు మండల కేంద్రంలోని పలువురు ఉపాధ్యాయులను కలిసి ముమ్మర ప్రచారాన్ని చేశారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సుందరరాజుయాదవ్ గెలుపే బీసీల గెలుపు అని ఇంటింట ప్రచారాన్ని సుడిగాలి పర్యటన సాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, నీరటి రాజుముదిరాజ్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీల ప్రాధాన్యత అవసరమని మన వాదాన్ని గెలిపించాలని, సీరియల్ నెంబర్ 19లో సుందర్‌రాజ్ యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం కృష్ణ, హంస ప్రతాప్, అనిల్, రాజు, రామచందర్, సాయిమల్లు, రవీందర్‌లతో పాటు, పలు కళాశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ మోహన్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*




కాకతీయ విశ్వవిద్యాలయంలో హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో అధ్యాపకులు డాక్టర్ వడ్డేపల్లి మోహన్‌ను మహాత్మ జ్యోతిరావుపూలే హాస్టల్ జాయింట్ డైరెక్టర్ గా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ మోహన్ కు అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## కేయూ దూరవిద్య ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం 2025-26 అకాడమిక్ సంవత్సరానికి వివిధ కోర్సులకు సంబంధించిన డిగ్రీ, పిజీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేసామని దూరవిద్య కేంద్ర సంచాలకులు పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23నుండి మార్చి 25 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ప్రవేశాలు పొందవచ్చని, మిగతా వివరాలకు ఎస్‌డిఎల్‌సిఇ వెబ్‌సైట్లో చూడగలరని వారు కోరారు.




# అటవీ శాఖ అధికారుల దాడిని ఖండిస్తున్నాం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తభూపాలపల్లి*

మండలం ఆజంనగర్ శివారులో ఈనెల 20 న అటవీ అధికారులు పోడు చేసుకుంటున్న సుమారు 11 కుటుంబాలపై మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచిన సంఘటన ను మానవ హక్కుల వేదిక ఖండించింది. ఆదివారం మానవ హక్కుల వేదిక బృందం అటవీ అధికారుల దాడికి గురైన ఆజాంనగర్ గ్రామస్తులను కలిసి వాస్తవాలను సేకరించటం జరిగింది. గత 35 సంవత్సరాల గా వారు పోడు చేసి సాగు చేసుకుంటున్న భూములపై సుమారు 150 మంది అటవీశాఖ పోలీసులు దాడి చేసి గాయపరిచారనీ, ఈ దాడిలో పట్టెం శారద, పొదిల శ్రీను లు తీవ్రంగా గాయపడ్డారని, శారద ఆ దాడిలో తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయిందని, పొదిల శ్రీనును లాఠీలతో విపరీతంగా కొట్టి గాయపరిచారని వెల్లడించారు. ఇంత చేసి వాళ్లు చేసిన నేరం ఏమిటంటే వారు గత 35 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములలో కందకాలు తీసి వ్యవసాయాన్ని కొనసాగకుండా చేయడానికి జెసిబి లతో వచ్చిన అధికారులను అడ్డుకోవటమే అన్నారు. సాగు చేసుకుంటున్న కుటుంబాలలో అందరూ గుంట భూమి లేని అత్యంత వెనుకబడ్డ, దళిత కుటుంబాల వారే అని అన్నారు. వివరాల్లోకి వెళితే గత రెండు సంవత్సరాలుగా డి ఆర్ ఓ గా పనిచేస్తున్న అధికారి సుమారు 30 ఎకరాల పోడు భూమిలో



పత్తి సాగు చేయడానికి గత సంవత్సరం చివర్లో సుమారు 5 లక్షల రూపాయలను తీసుకున్నదని, ఆమెకు డబ్బులు ఇచ్చిన తర్వాతే మేము పత్తి పంట పెట్టుకున్నామని వారు చెబుతున్నారని, అంతకుముందు 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ ఉన్నప్పటికీ ట్రాక్టర్లతో భూమి దున్నటానికి మాత్రం ఆమెకు డబ్బు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు. అయితే పంట చేతికి వచ్చిన తర్వాత అదనంగా ఇంకా రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని ఈ 11 కుటుంబాలను ఆమె డిమాండ్ చేయడం వల్ల సమస్య తలెత్తిందని అన్నారు. ఆమె అడిగిన అదనపు సొమ్మును ఇవ్వటానికి నిరాకరించటం వల్ల కక్షగట్టిన అధికారి గురువారం నాడు సుమారు 150 మంది అధికారులతో, పోలీసులతో వచ్చి ఈ దాడికి పాల్పడిందని ఆరోపించారు. అడ్డగించిన రైతులను కిందపడి వేసి అధికారులు బూట్లతో తన్ని, తొక్కి గాయపరిచారని, లాఠీలతో విచక్షణారహితంగా కొట్టారని ఆరోపించారు. ఇలాంటి దాడి ఎంత మాత్రమూ సహించరానిదని, మానవీయ కోణంలో చూసినప్పుడు అత్యంత హేయమైన చర్యగా మానవ హక్కుల వేదిక భావిస్తూ ఉన్నదని అన్నారు. దాడి చేసిన అధికారులపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, గ్రామస్తులు అక్రమంగా సాగు చేసుకుంటున్నారని అధికారులు భావిస్తే వారికి ముందస్తుగా సమాచారం ఇచ్చి వివరణ ఇవ్వడానికి సమయం ఇచ్చిన తరువాతే చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో భాగంగా ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజల నుంచి సేకరించిన సమాచారం మేరకు నిర్ధారణ చేసుకొని పోడు చేసుకుంటున్న భూములకు పట్టాలని ఇవ్వాలని, గాయపడ్డ పట్టెం శారద, పొదిల శ్రీను లకు వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, వారిద్దరికీ ప్రభుత్వం తక్షణం లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పోడు భూములన్నింటికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. మానవ హక్కుల వేదిక బృందంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతియ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి టి హరికృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి దిలీప్, సభ్యులు హనుమాన్ ప్రసాద్, కర్ణాటక సమ్మయ్య, చంద్రగిరి శంకర్ లు పాల్గొన్నారు.

# నా భర్త హత్య కేసును సీబీసీఐడీకి అప్పగించాలి.!

**హత్య వెనుక బీఆర్ఎస్**

**పెద్దల హస్తం ఉంది**

**మృతుడి భార్య నాగవెల్లి సరళ..**

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*

నా భర్త హత్య కేసును సీబీసీఐడీకి అప్పగించాలని, హత్య వెనుక బీఆర్ఎస్ పెద్దల హస్తం ఉందన హత్యకు గురైన రాజలింగా మూర్తి భార్య నాగవెల్లి సరళ..ఆరోపించారు. ఆదివారం వారి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎస్పీ గారి పెట్టిన ప్రెస్మీట్ ని ఇందాకే చూడడం జరిగింది. అందులో జిల్లా ఎస్పీ చెప్పినట్టుగా కాకుండా మాకు ఇంకా చాలా అనుమానాలు ఉన్నాయి. ముందు నుండి నేను ప్రతిసారి చెప్పినదే ఇప్పుడు కూడా చెప్తున్నాను ఇందులో చాలా పెద్ద మనుషుల ప్రమేయం ఉంది. పెద్దమనుషులు అంటే కెసిఆర్ హరీష్ రావు కేటీఆర్ రమణారెడ్డి హరిబాబు తదితరులు ఉన్నారు. కొత్త హరి బాబూ డైరెక్షన్లోనే అంత జరిగింది అన్నారు. రమణ రెడ్డి అత్యంత అనుచరుడు హరిబాబు హత్యలో ఇన్వాల్వ్ అయి ఉన్నాడని సాక్షాత్తు జిల్లా ఎస్పీ నే ప్రకటించాడు.



నేడు మీ సమాధానం ఏంటి మరి? హరిబాబు చేసే హత్య రాజకీయాలకు నీ మద్దతు ఉందా? మీ పార్టీ మద్దతు ఉందా? అని ప్రశ్నించారు.. మొన్న మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డికి చెప్పినట్టుగా పార్టీ ఇలాంటి వాటిని ప్రోత్సహించదు హత్య రాజకీయాలు చేయదు అన్నాడు కదా? మరి ఈరోజు జిల్లా ఎస్పీ గారు చెప్పారు హరిబాబు ఉన్నారని. హరిబాబు ఏమో నేను ఉన్నాను చంపండి రా నేను చూసుకుంటా అని అంటే దీని వెనకాల మాజీ ఎమ్మెల్యే ఉన్నాడని స్పష్టంగా అర్థం అవుతుంది. నిన్నటి వరకు భూమి విషయం అన్నారు భూమి విషయం ఐతే మధ్యలో బి ఆర్ ఎస్ లీడర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరి బాబు ఎలా వచ్చాడు? ఆ భూమికి హరి బాబుకు సంబంధం ఏంటి? అన్నారు. హరిబాబు అంటే గండ్ర వెంకటరమణ రెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడు. దీనికి ఈరోజు మాజీ ఎమ్మెల్యేనే సమాధానం చెప్పాలి. ఆరోజు మేము ఏం చేయకుండానే తప్పును తప్పు అని చెప్పడమే మాది పెద్ద తప్పుగా అయింది. మేము ఒక బీసీ కుటుంబానికి (వడ్రంగి) చెందినము కాబట్టి ఆరోజు మమ్మల్ని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. మరి ఈరోజు ఏం చేస్తారో ఆయన చెప్పాలని అన్నారు . బిఆర్ఎస్ పార్టీ అధినేత కుమార్తె అయినటువంటి కల్వకుంట్ల కవిత రేపటి జయశంకర్ జిల్లా పర్యటన బాధిత కుటుంబానికి అండగా నిలబడడానికా లేక ప్రోత్సహించడానికి విందులకా, వినోదాలకా?, హరిబాబు అంటే భూపాలపల్లి ప్రజానీకానికి ఎప్పుడో తెలుసు అతని చేసే చిల్లర రాజకీయాలు వల్ల చాలామంది ప్రజలు అన్యాయానికి గురయ్యారు. అతని మీద చాలా కేసులు నమోదయ్యాయి. ఈ హత్య వెనుక ఎంతటి పెద్దవారైనా ఉన్నవారిని వదిలేయకుండా ఈ ప్రభుత్వం సీబీసీఐడీ కి గాని, సీఐడి గాని అప్పగించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. తద్వారా మాకు మా కుటుంబానికి న్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు నాగవెల్లి సరళ స్పష్టం చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**కాటారం మాజీ**

**ఎంపీపీ పంతకాని సమ్మ**

*కాటారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టభద్రులను కలిసి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ



బలపరిచిన ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్, నాయకులు ఆత్మకూరి కుమార్, సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, చిలువేరి రూపేష్, మారుపాక రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే నిరుద్యోగులకు న్యాయం

**బిజెపి మండల అధ్యక్షుడు బండ శ్రీకాంత్**

*మల్హార్ రావు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*



మండలంలోని మల్లారం గ్రామంలో బీజేపీ మండల అద్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యం ఆదివారం ఇంటింటికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో కూడా అందాల అంటే తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉంది దానిలో భాగంగానే ఈరోజు తెలంగాణలో జరుగుతున్న టువంటి ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. బారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మాజి మండల అధ్యక్షులు గంగాధర్ సమ్మయ్య, మండల కన్వీనర్ బొమ్మణ భాస్కర్ రెడ్డి, కో కన్వీనర్ ఆత్మకూరు స్వామి యాదవ్ పాల్గొనడం జరిగింది.

# బాల్యంలో చేసిన తీపి గుర్తులు మరువలేనివి

**ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

*కాటారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*



బాల్యంలో చేసిన తీపి గుర్తులు మరువలేనివని 200405 పదవ తరగతి బ్యాచ్ కాటారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం కాటారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని సంబంధిత ఉపాధ్యాయ బృందంతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల దశలో చేసిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా వివిధ హోదాల్లో ఉన్న వారంతా ఒక్కతాటిగా ఒక వేదికగా ఈ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందాన్ని నమస్కరిస్తూ ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు గాయత్రీ, శరణరోజ్, జీవన్ రెడ్డి, మధు, రఘు, శ్రీనివాస్, రమేష్, విద్యార్థులు రవిశంకర్, మహేష్, మజహార్, సుధాకర్, కర్ణాకర్, అశోక్, రాజశేఖర్, నరేష్, వేణు, శ్రీదేవి, శైలేజ, లక్ష్మి, సుగంధ, పుష్పలత పాల్గొన్నారు.

# నేషనల్ అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ ని ఘనంగా సన్మానించిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో జరుగుతున్న నేషనల్ లెవెల్ కోల్ ఇండియా గేమ్స్ మీట్ కి అబ్జర్వర్ గా విచ్చేసిన నేషనల్ అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ సాగంగపాణిని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. జిల్లాలో 400 మీటర్స్ సింతేటిక్ ట్రాక్ కొరకు కృషి చేస్తానని సారంగపాణి తెలిపారు కోచ్ నాగేంద్ర, కొండల్, నాగరాజు,చలం,బాబర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా నూతన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా మల్లారెడ్డి , ప్రధాన కార్యదర్శిగా రడం శ్రీనివాస్

### ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికైన నూతన పాలకవర్గం

*ఫిబ్రవరి 23, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఆదివారం ఉదయం హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ వద్ద గల రెవెన్యూ గెస్ట్ హౌస్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన హనుమకొండ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజీజ్ ఖాన్, ఉమ్మడి వరంగల్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ రవీందర్ సభకి అధ్యక్షత వహించారు. తర్వాత నిర్వహించిన ఎన్నిక ప్రక్రియలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినట్లు ఎన్నికల అధికారి అడ్వకేట్ ఎం రాజేందర్ ప్రకటించారు. ఈ ప్రక్రియను ఉమ్మడి వరంగల్ జిల్లా వాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ కుమార్ ప్రధాన కార్యదర్శి బి .వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లాకు సంబంధించిన తొమ్మిది క్లబ్ లకు చెందిన 18 మంది ఓటర్లు, సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని బలపరచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ హనుమకొండ జిల్లా నూతన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ పాలకవర్గంలో ప్రెసిడెంట్ గా మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా రడం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా అనిత, కోశాధికారిగా లక్ష్మణ్, కార్యనిర్వాహక సభ్యులుగా లాజర్స్, దయాకర్, అనిల్, రూప ఎన్నిక కాబడినట్లు ఎన్నికల అధికారి ఎం. రాజేందర్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, ప్రసాద్ రావు, ఈశ్వర్ కుమార్, కుమారస్వామి, రమేష్, రాము, తిరుపతిరెడ్డి, రాజేందర్, సాత్విక్ లతో పాటు సీనియర్ క్రీడాకారులు, మరియు క్రీడాభిమానులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొని నూతనం గా ఏర్పడిన పాలకవర్గ సభ్యులను అభినందించారు.





# నాలుగో జంక్షన్ నిర్మాణం ఎప్పుడో ? సుందరీకరణకు ఎన్నాళ్లో ?

*( పరకాల ప్రభాత వార్త )*

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మంజూరైన జంక్షన్ లో మూడు జంక్షన్ ల నిర్మాణం పూర్తయింది. అందుకు సంబంధించిన నిధులు వచ్చి ఉన్నా 13 నెలలుగా కాంగ్రెస్ పాలకులు దృష్టి సారించడం లేదు. పరకాల పురపాలకం పరిధిలో అంబేద్కర్ సెంటర్, అంబాల రూటు లో బెల్లంపల్లి క్రాస్ రోడ్ వద్ద, పరకాల హుజురాబాద్ రహదారిలోని మొగుళ్ళపల్లి క్రాస్ వద్ద మూడు జంక్షన్ లను బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించి ప్రారంభించారు. ఇరుకు రహదారి అయిన పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద మాత్రం నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకున్న నాధుడే లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఒకవైపు ఓ రాజకీయ నాయకుడి భవంతి, నాలుగు రోడ్ల కూడలిలో ముస్లింల జెండా గద్దె, మరోవైపు సాదిక్ అలీ బాబా దర్గా ఉంది. ఆ ప్రాంతం ఇరుకుగా ఉంటుంది. అక్కడే తోపుడు బండ్ల పండ్ల వ్యాపారం కొనసాగుతూ ఉంటుంది. అయినా రహదారుల వెడల్పు,పట్టణ సుందరీ కరణ పనులకు అధికారులు,పాలకులు చమర గీతం పాడి పుష్కర కాలమైంది. డ్రైనేజీల మరమ్మత్తులు లేవు. కనీసం నడవడానికి రోడ్డు సౌకర్యం లేదు. పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద అత్యధిక రద్దీ ఉన్నా నియంత్రణ చర్యలు చేపట్టడంలో అధికారులు,పాలకులు విఫలమణి పురజనులు విమర్శిస్తున్నారు.



# హనుమకొండ ఆర్టీసీ డిస్పెన్సరీలో పెరిగిన వైద్య సౌకర్యాలు

### ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*ఫిబ్రవరి 23, ప్రభాతవార్త బాలసముద్రం :*

హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీలో వైద్య సౌకర్యాలు పెరిగాయని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. సంస్థ ఎండి వి. సజ్జనార్ ద్వారా అధునాతన పరికరాలు హనుమకొండ డిస్పెన్సరీలో లో ఏర్పాటు చేయడం జరిగిందని రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. ఇటీవల ఒక పత్రికలో కార్మికుల అధిక పని భారం వలన పేషెంట్ల సంఖ్య పెరిగింది అనే వార్తపై ప్రభాతవార్త అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ పేషంట్ల సంఖ్య పెరిగింది అనేది వాస్తవమేనని, అయితే గతంలో ఆసుపత్రిలో కొన్ని పరికరాలు మాత్రమే ఉండేవని, కానీ ఇటీవల అధునాతన పరికరాలు పెంచడం డిస్పెన్సరీకి మెడిసిన్స్ కోసమే కాకుండా ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు మెడికల్ టెస్టుల కోసం డిస్పెన్సరీకి అధిక సంఖ్యలో వస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఈసీజీ ఫెసిలిటీ, బీపీ చెక్ అప్, హైట్ చెకప్, వెయిట్ చెకప్, టెంపరేచర్, ఐ విజన్ చెక్ అప్, మరియు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ టెస్ట్, రాండమ్ బ్లడ్ షుగర్ టెస్ట్, సెరం ట్రిగ్లీ సరైడ్స్ టెస్ట్, సెరం కొలెస్ట్రాల్ టెస్ట్, సెరం బిలీ రూబిన్ టెస్ట్, సెరం క్రియేట్ నైన్ టెస్ట్, బ్లడ్ యూరియా, యూరిన్ బ్లడ్ షుగర్స్, తదితర అనేక పరీక్షలు హాస్పిటల్లో ఏర్పాటు చేయడం వల్ల ఉద్యోగస్తులతోపాటు ఉద్యోగుల కుటుంబ సభ్యులు కూడా అధిక సంఖ్యలో పై టెస్టులను ఉపయోగించుకోవడం వల్ల ప్రతిరోజు అధిక సంఖ్యలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు డిస్పెన్సరీ కి వస్తున్నారని అన్నారు. హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన అధునాతన టెస్టుల పరికరాలను ఉపయోగించుకోమని ఆర్టీసీ సేఫ్టీ వార్డెన్ లు, హెల్త్ వాలంటీర్లు రీజియన్ లోని 9 డిపోలలో ప్రచారం చేయడంతో పై విధంగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు రీజియన్ లోని తొమ్మిది డిపోల నుండి అధిక సంఖ్యలో డిస్పెన్సరీ కి వస్తున్నారని డి. విజయభాను అన్నారు. ప్రతి డిపోలో సేఫ్టీ వార్డెన్, మరియు హెల్త్ వాలంటీర్లను ఏర్పాటు చేశామని వారి ద్వారా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయాలపై ఎప్పటికప్పుడు సేఫ్టీ వార్డెన్ లు, హెల్త్ వాలంటీర్లు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సలహాలిస్తూ వారి ద్వారా 9 డిపోల నుండి హనుమకొండ డిస్పెన్సరీకి రావడం జరుగుతుందని అన్నారు. అంతేకానీ పని భారంతో ఉద్యోగులు సిక్ అవుతున్నారన్న మాట అవాస్తమని అన్నారు. ఇటువంటి వార్తల్లో నిజం లేదని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్యాన్ని, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని డిస్పెన్సరీలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ద్వారా డిస్పెన్సరీ కి వచ్చిన అధునాతన టెస్ట్ పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు. అంతేకాక హాస్పిటల్లో లేడీ డాక్టర్, మరియు జెంట్ డాక్టర్ని ఏర్పాటు చేశామని, ఎమర్జెన్సీ సమయంలో ఉద్యోగులు హన్మకొండలోని రోహిణి హాస్పిటల్, ఏకశిలా హాస్పిటల్, సంధ్యారాణి హాస్పిటల్ లలో ట్రీట్మెంట్ తీసుకునే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ హాస్పిటల్ లోని డాక్టర్లు ఆర్టీసీ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు డిస్పెన్సరీలో అధునాతన పరికరాలు ఉండటం వలన వారికి సరైన ట్రీట్మెంట్ ఇవ్వడం వలన హాస్పిటల్ కి వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు తార్నాక హాస్పిటల్కు వెళ్లకుండా వారికి ఇక్కడి డాక్టర్లు సరైన ట్రీట్మెంట్ తో పాటు ఇక్కడే మందులు ఇవ్వడం వలన తార్నాక హాస్పిటల్ కు వెళ్లే వారి సంఖ్య కూడా తగ్గిందని అన్నారు. హనుమకొండ డిస్పెన్సరీ మరియు హనుమకొండలోని ఆర్టీసీ గుర్తించిన ప్రైవేటు క్రిటికల్ కేర్ హాస్పిటల్ లలో కంటే ఇంకా మెరుగైన వైద్యం అవసరం అయితే హైదరాబాదులోని తార్నాక్ హాస్పిటల్ కి కూడా రిఫర్ చేయడం జరుగుతుందని అన్నారు.






# ప్రజావాణి కార్యక్రమం రద్దు

*ప్రభాతవార్త సుబేదారి:*

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం(24/02/2025)రోజున నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం.

*శాయంపేట, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:*

శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన పెంబర్తి సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న



సంపత్ చిన్ననాటి స్నేహితులు శాయంపేట జడ్పీఎస్ఎస్ (బాలుర)2005 2006 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన వారు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబానికి భరోసగా 16, వేలు ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి మిత్రులు నాని, విజయ్,సూర్యప్రకాష్, చంద్రశేఖర్, బిక్షపతి, సందీప్, నగేష్, సుమన్, బాలకృష్ణ, సతీష్ ఉన్నారు.

# పుణ్య స్నానమాచరించిన దాస్యం దంపతులు

*ఫిబ్రవరి 23, ప్రభాతవార్త బాలసముద్రం :*

మహా కుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ వద్ద ఉన్న గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం రోజున సతీసమేతంగా వెళ్లి పుణ్య స్నానమాచరించారు.





ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా క్షేమంగా ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు ప్రభాతవార్తకు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

*పరకాల ఫిబ్రవరి 23 (ప్రభాత వార్త )*

పరకాల పట్టణంలోని మమతా నగర్ కాలనీలో ఆదివారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆద్వర్యం లో బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. టీచర్స్ సమస్యల్ని పరిష్కరించడానికి పోరాటం చేసే వక్తి. దేశం లోని మధ్యతరగతి, బడుగు వర్గాల గురించి ఆలోచన చేసే పార్టీ బీజేపీ అని పన్నెండు లక్షల వరకూ పన్ను రాయితీ కలిపించి పెదవర్గాలను అదుకున్నది మోడీ అని నిరంజన్ అన్నారు. ఈ కార్యక్రమం లో పరకాల బిజెపి ఎమ్మెల్సీ కన్వీనర్ కుక్కల విజయకుమార్, పట్టణ నాయకులు సంఘ పురుషోత్తం,బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రమనీయం రామప్ప దేవాలయం

## మహాశివరాత్రికి ముస్తాబౌతున్న ఆలయం



**ఈవో బిల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతి నొంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామ సమీపంలో ఉంది. ఈ ఆలయం అశేష శిల్ప కళ సంపదతో ఉండడంతో పాటు చుట్టూ ప్రకృతి రమణీ యతతో పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుంది. సుమారు 40 ఏళ్లకు పైగా మహా శిల్పి రామప్ప ఆధ్వర్యంలో శిల్పులు ఎంతో శ్రమించి ఈ ఆలయాన్ని నిర్మించినందున మహా శిల్పి రామప్ప పేరున రామప్ప దేవాలయంగా పిలువబడుతుంది. ఒక శిల్పి పేరున దేవాలయం ను పిలవడం అనేది ఈ దేవాలయాల నికే చెందుతుంది. రామప్ప దేవాలయాన్ని క్రీస్తు శకం 1213లో కాకతీయ రాజైన గణపతి దేవుడు ఆలయం నిర్మించినట్లు శాసనంలో పేర్కొన్నారు. కాటేశ్వర, కామేశ్వర, రుద్రేశ్వర ఆలయాలు ఉండేవి. రుద్రేశ్వరాలయం మాత్రమే ఉండి మిగిలిన ఆలయాలు ఆలయాలు శిధిలావస్థకు చేరు కున్నాయి. గుడి ప్రక్కన ఉన్న కామేశ్వరాలయం పూర్తిగా శిధిలం కావడంతో దాన్ని రీ కన్స్ట్రక్షన్ చేసేందుకు ఆర్కిలాస్కర్ సర్వే ఆఫ్ ఇండియా శ్రీకారం పుట్టింది. కానీ అధికారుల అలసత్వం వల్ల ఈ ఆలయాల పునర్నిర్మాణం లో జాప్యం జరుగుతుందని విమర్శకులు పేర్కొంటున్నారు. ఇసుక పునాదులపై నక్షత్ర ఆకారంలో ఉన్న ఆరడుగుల వేదికపై ఈ ఆలయం నిలువెత్తుగా నిలిచి ఉంటుంది. అపురూప శిల్ప సంపద చక్కగా చెక్కిన రాతి స్తంభాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. రామప్ప గుడిలోని విగ్రహాలు స్తంభాలపై ఉన్న శిల్పాలు ప్రధానంగా దేవాలయ మంటపంపై పలు కోణాల్లో నాలుగు పక్కల అమర్చిన పెద్ద నల్ల రాతి నాట్య కత్తెల విగ్రహాలు అతి సుందరంగా కనిపిస్తాయి ఆ విగ్రహాల ఆభరణాల అలంకరణ వాటి త్రిబంగి నాట్య భంగిమలు శిల్పకారులు అనే సమూహితులను చేస్తున్నాయి దేవాలయం లోని స్తంభాలపై చెప్పిన నాట్య భంగిమలు మృదంగా అది వాద్యములు అనేక రకములైన వాద్యముల రేఖలు చిత్రించబడి ఉన్నాయి తునికి సలాడుతుంది. గుడి పక్కనే సరస్సు ఉండడం వేలాది ఎకరాల సాగు భూమికి సాగునీరు అందించడంతో ఈ ప్రాంతంలో సస్యశ్యామలమై రైతు లేని సిరులు కురిపిస్తుంది. ఆలయంలో ప్రధానంగా నాగిని, సింహగర్జన, ఏనుగు, నందీశ్వరుడు, శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. దేవాలయంపై ఉన్న ఇటుకలు నీటిలో తేలియాడడం విశేషం. జిల్లా కేంద్రానికి 67 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామప్ప దేవాలయానికి దేశ విదేశాల నుండి పర్యాటకులు వస్తుంటారు. పర్యాటకుల సౌకర్యార్థం బోటింగు కాటేజీలను ఏర్పాటు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామప్ప శిల్పకళా సంపద కు గుర్తింపు వచ్చి దేవాలయానికి ప్రపంచ వారసత్వ సంపదగా పేరు వచ్చింది. ప్రస్తుతం ఈ దేవాలయం పరిసరాలలో ప్రసాద్ స్కీమ్లో రూ. 200 కోట్లతో నిర్మాణాలు చేపడుతూ వచ్చే పర్యాటకుల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రామప్పలో మహాశివరాత్రికి భారీ ఏర్పాట్లు ఈనెల 26వ తేదీ నుండి మహాశివరాత్రి పండుగ నాలుగు రోజులపాటు జరగనున్నందున ఆలయ ఈవో ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా ఉండేందుకు చలువ పందిళ్లు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో ములుగు డిఎస్పి రవీందర్ దేవాలయానికి వచ్చి అరికాళ్ళతో చర్చించి పోలీసులను జాతర సందర్భంగా బందోబస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక రూపొందించారు. ఫోటో : ఈవో శ్రీనివాస్ శివరాత్రి రోజున భక్తులకు ప్రత్యేక పూజలు ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్ మహా శివరాత్రి సందర్భంగా రామప్ప దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. గతంలో ఎన్నడలేని విధంగా ఈసారి ఏర్పాట్లు చేస్తున్నా మని ముఖ్యంగా దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 26న బుధవారం మహాశివరాత్రి ఉదయం 4:30 గంటలకు సుప్రభాతం, 6 గంటలకు గణపతి పూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవాచనం, అంకురార్పణ, రక్షాబంధనం, రుత్వికరణం, సామూహిక రుద్రాభిషేకం, రాత్రి 10 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం, జాగరణ జరగనుంది. 27న గురువారము ఉదయం 5 గంటలకు సుప్రభాతం, గణపతి పూజ, రుద్రాభిషేకం, ఉదయం 11 గంటల నుంచి గణపతి పూజ, విగ్రహారాధన, వీరభద్ర పల్లైటరము, సాయంత్రం భద్రకాళి పూజ, సహస్రనామార్చన, బలిహరణ, రాత్రి దీపోత్సవం, ఇదేరోజు తెల్లవారుజామున 4 గంటలకు అగ్నిగుండలో నడుచుట జరుగుతుంది. 28న శుక్రవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతం, గణపతి పూజ, స్వామి వారికి రుద్రాభిషేకం, ఉదయం 8 గంటలకు నాగవల్లి గెలుపు, ఆశీర్వచనం, ప్రసాద వినియోగం జరుగుతుందని ఈవో బిల్లా శ్రీనివాసు వివరించారు.

# అటవీశాఖ అధికారుల ఆటవిక చర్య


**దాడికి కారణం అయిన అటవీ శాఖ అధికారుల పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి... చర్ల అటవీ శాఖ అధికారి సస్పెండ్ చేయాలని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ... డిమాండ్.ఈ ఘటన పైన జాతీయ మానవ హక్కుల కమిషన్ కి, ఎస్సి ఎస్టీ కమిషన్ లకు ఫిర్యాదు..**



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త,** అటవీ శాఖ అధికారుల్లో కర్కశత్వం రాజ్యమలుతోంది. తాము మనషులమనే విషయాన్ని మరచి అందరు తలదించుకునేలా కొందరు అటవీ శాఖ అధికారులు ప్రవర్తించిన తీరు అటవీ ఆ శాఖకు మాయని మచ్చ తెచ్చేలా వుంది. ములుగు జిల్లా వెంకటాపురం మండలం యాకన్నగూడెం అటవి పరిధిలో గిరిజనుడు పై మానవత్వం మరిచి దాడికి దిగి ఆటవిక చర్యకి పూనుకున్న అటవీశాఖ అధికారుల తీరు జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. విషయం పూర్వాపరాలోకి వెళితే అడవికి వెళ్లిన గిరిజనుడిని అటవీ శాఖా సిబ్బంది పట్టుకొని విచక్షణ రహితంగా కొట్టినట్లు బాధితుడు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన పైన ఆదివాసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నన్ను వదిలేయండి అంటూ కాళ్ళు పట్టి వేడుకున్న ఆ వృద్ధుడి పైన ఏ మాత్రం కనికరం చూపలేదని బాధితుడు కన్నీళ్ల పర్యంతమవుతు తన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన లుంగీని సైతం లాగి తన ముఖం పైన కప్పి రాక్షస క్రీడని తలపించేలా బూట్ కాలుతో తన్నడం, గుద్దిన చోటే పిడి గుద్దులు పదే పదే కొట్టడంతో బాధితుడు ప్రాణాప్రాయ స్థితిలోకి జారుకున్న ఆ గిరిజనుడిని తన ఇంటి ముందున్న రోడ్డు పైన వదిలేసి వెళ్లినట్టు గ్రామస్తులు తెలుపుతున్నారు. తాము తీవ్రంగా కొట్టినట్లు అటవీ శాఖా సిబ్బంది కుటుంబ సభ్యులతో చెప్పడం విశేషం. తన కుటుంబ పోషణ కోసం పాల్వంచ పట్టణం లో ఒక భూ స్వామి దగ్గర పని చేస్తున్న కోరం సమ్మయ్య తన కొడుకు వివాహం కోసం తన స్వస్థలానికి వచ్చినట్టు తెలుస్తోంది. తన కుమారుడి వివాహం సోమవారం ఉందని బాధితుడి భార్య తెలుపుతూ ఉన్నది. చర్ల మండల అటవీశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి..అటవీ శాఖా అధికారులు ఆదివాసీల పైన వరస దాడులకు పాల్పడుతూ ఉన్నారని ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి, ఉయిక శంకర్, పూనెం సాయి ఆరోపించారు. ఆదివారం అటవీ శాఖా అధికారుల చేత దాడికి గురై గాయాల పాలైన ఏకన్నగూడెం గ్రామానికి చెందిన కోరం సమ్మయ్య ను పరామర్శించారు. సమ్మయ్య ను, కుటుంబ సభ్యులను పూర్తి వివరాలు అడికి తెలుసుకున్నామని ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు. అడవికి వెళ్లిన ఆదివాసీ పైన అటవీ శాఖా అధికారులు మూడు పక్కటెముకలు విరిగేలా అత్యంత పాశవికంగా దాడి చేయడం హేయమైన దుశ్చర్య అని మండిపడ్డారు. ఒకవేళ సమ్మయ్య తప్పు చేస్తే శిక్షించడానికి న్యాయ వ్యవస్థలు ఉన్నాయని, కొట్టడానికి అటవీశాఖ అధికారులకు అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరిచ్చారని అటవీశాఖ అధికారుల తీరును ప్రశ్నించారు.తనని వదిలేయమని ఎంత ప్రాదేయ పడిన కనికరం చూపకుండా దాడి చేయడం అమానవీయ చర్య అన్నారు.ఆదివాసీలు శతాబ్దాలుగా అడవిని కాపాడితే అటవీ శాఖా ఉద్యోగులు కంచే చేను మేసినట్టు అడవిని అమ్ముకుంటున్నారు అని విమర్శించారు. ఈ అమానవీయ ఘటన పైన జాతీయ మానవ హక్కుల కమిషన్ ని, ఎస్సి ఎస్టీ కమిష్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు నర్సింహా మూర్తి, శంకర్, సాయి తెలిపారు.సమ్మయ్య కుటుంబం రోడ్డు పడిందని, నష్టపరిహారంగా 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... కోరం సమ్మయ్య కు న్యాయం జరగక పోతే చర్ల రేంజ్ ఆఫీస్ ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఏస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏఎన్ఎస్ మండల అధ్యక్షులు కుంజ మహేష్,వాసం నారాయణ తదితరులు పాల్గొన్నారు..




## మంత్రి సీతక్కని కలిసిన ఆకిరెడ్డి



**వెంకటాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి డాక్టర్ సీతక్క రామప్ప దేవాలయ సందర్శన నిమిత్తం ఆదివారం రాగా రామప్ప దేవాలయం పరిరక్షణ కమిటీ చైర్మన్ ఆఖరి రామ్మోహన్రావు సీతక్కను మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆమెకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామప్ప శివపార్వతి కళ్యాణం హాజరు కావాలని ఆయన కోరారు. అలాగే రామప్ప దేవాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని అన్నారు. ఎండోమెంట్, అరికెలాజికల్ డిపార్ట్మెంట్ల మధ్య సమన్వయం లోపించినది దీనిని తమరు గాడిలో పెట్టాల్సిందిగా రామ్మోహన్రావు మంత్రి సీతక్కను కోరారు.

## బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు..



**ములుగు జిల్లాక్రైం(వెంకటాపురం),ప్రభాతవార్త** బీఎస్పీ రాజ్య స్థాపనకు బహుజనులు ఐక్యం కావాలని బిఎస్పీ ములుగు జిల్లా ఇన్చార్జ తడికల శివకుమార్ అన్నారు. ఈ సందర్భాగా మాట్లాడారు. వెంకటాపురం మండలంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు పెరిగా యన్నారు. మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి ఆధ్వర్యంలో తాటి సంజయ్, వేల్పుల బాబురావులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగిందని ప్రకటనలో తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జ్ తడికల శివకుమార్ కార్యకర్తలకు కండువా కప్పి వపార్టీలోకి సాదరంగా ఆహ్వానించా రన్నారు. తాటి సంజయ్, బాబురావు పార్టీలో చేరడం శుభపరిణామమని, పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. బీఎస్పీ మాత్రమే ఎస్సీ ఎస్టీ బీసీలను రాజ్యాధికారానికి తీసుకు వస్తుందని తెలిపారు. బహుజన రాజ్య స్థాపన కోసం ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యం అవ్వాలని పిలుపు నిచ్చారు. బిఎస్పీ ఉద్యమంలోకి వరవడిగా ముందుకు రావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు వెంకటాపురం మండల ఇన్చార్జి కుమ్మరి రాంబాబు, సోషల్ మీడియా ఇన్చార్జి జనగామ కేశవరావు, వెంకటాపురం మండలం పార్టీ అధ్యక్షులు సొల్లేటి గణేష్ ,ఉపాధ్యక్షులు కంతి నేత్రానంద్ ,పార్టీ నాయకులు అంగాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ గెలుపు

**ములుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** బహుజన ఉపాధ్యాయ ఎన్నికల అభ్యర్థి పూల రవీందర్ గెలుపు బహుజన కులాల ఉద్యమాలకు దీక్షసూచి కాగలదని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ అన్నారు.ములుగు జిల్లా కేంద్రములో కీర్తి శేషులు నల్లెల కుమారస్వామి గృహములో ఆదివారం జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ అధ్యక్షతన మున్నూరు కాపు ముఖ్య నాయకుల సమావేశములో నిర్వచించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ హాజరై మాట్లాడుతూ బహుజన కులాల ఐక్యత రాజ్యాధికారం కారం వైపు అడుగులు వేయాలని దీనికి పూల రవీందర గెలుపు చిహన్నం కావాలని అన్నారు. బీసి ఉద్యమాలు రాజి పడుతూ ఉద్యమాలు గతములో నడిపారని ఇక ఆ ఉద్యమాలకు చమర గీతం పాడి కసి పట్టుదల సమస్య సాధనకు తిరుగు లేని పోరాటలకు సిద్ధం అవుతున్న తరుణం లో మ్మెల్సీ ఎన్నికలు వచ్చాయాని ఈ ఎన్నికలలో బీసి వాదాన్ని గెలిపించు కోవలిసిన అవసరముందని అన్నారు. బీసీ లు ఎస్సి, ఎస్ టీ లు ఒక్కటి కావలిసిన అవసరమున్నదని ఈ ఎన్నికల గెలుపుతో ఆ ఉద్యమాలకు ఊపు ఇచ్చిన వారం అవుతామని అన్నారు. జండాలు ఏజండాలు ప్రక్కన పెట్టాలనీ, బహుజన వాదం వైపు అడుగులు వేసి పూల రవీందర్ గెలుపు తొలి మెట్టు కావాలన్నారు. ఈ సమావేశం గంగ్రత్ విజయాకర్, నల్లేల భరత్ కుమార్, గుండ బిక్షపతి, పొడల ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 09 మంది సభ్యుల లొంగుబాటు

ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 09 మంది సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. ములుగు జిల్లా పోలీసులు మరియు 39బిఎన్ సిఆర్పిఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మరియు ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని (09) మంది మావోయిస్టులు ఆదివారం జిల్లా ఓఎస్డీ ఎదుట లొంగిపోవడం జరిగినది. లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు: 1. మడకం ఉం గ ఉంగయ్య తండ్రి ఊర, 32 సం, పామేడు పిఎస్ బీజాపూర్ జిల్లా కాంచల మీలేషియా కామెండర్ సభ్యుడు, 2. మడకం ఇడ్మి హిడ్మే తండ్రి ఊర, 23 సం, ఊడ్డమల్ల గ్రామం బీజపూర్ 3. పోడియం కో స కోసయ్య తండ్రి మాస, 32 సం, ఉడుత మల్ల గ్రామం,



బీజాపూర్, 4. సోడి జోగి తండ్రి సన్నాయ్య, 21 సం, గ్రామం ఉడతమల్ల, పామేడ్ పిఎస్, బీజాపూర్ జిల్లా, 5. కుంజం ఐతే తండ్రి దేవ 20 సం, గ్రామం ఉడతమల్ల గ్రామం పామేడ్ పిఎస్ బీజాపూర్ జిల్లా, 6. సోడి బుద్ర తండ్రి లింగ, 32 సం,ఉడతమల్ల గ్రామం పామేడ్ పిఎస్, బీజాపూర్ జిల్లా, 07. కుంజం కోస తండ్రి దేవా,31 సం, గ్రామం ఉడతమల్ల, పామేడ్ పిఎస్ బీజాపూర్ జిల్లా 08. పొడియం ఐతే తండ్రి దేవ, 18 సం, గ్రామం ఉడతమల్ల, పామేడ్ పిఎస్ బీజాపూర్ జిల్లా, 09. కుంజం కోస తండ్రి హుగా, 31 సం, గ్రామం ఉడతమల్ల, పామేడ్ పీఎస్, బీజాపూర్ జిల్లా, ములుగు జిల్లా పోలీసులు గత నెలల చేపట్టిన చేయూత కార్యక్రమంలో ద్వారా జిల్లా ఎస్పీ శబరిష్ ఐపీఎస్ కుటుంబ సభ్యుల తోటి నిర్వహించిన కార్యక్రమంలో పోటీ పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ధి పొందాలని కుటుంబ సభ్యులు కలిసి జీవనం గడపాలని తెలియజేయడం జరిగింది. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలని పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ లేక స్వయంగా గాని వారి దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో లేదా ఉన్నతాధికారుల వద్ద గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్నిపట్టు ఫలాలను అందజేయడానికి ములుగు జిల్లా పోలీసులు ఎప్పుడు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ కమాండెంట్ సతీష్ కుమార్, సిఐ అనుముల శ్రీనివాస్, ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్, మంగపేట ఎస్సై టీవీ ఆర్ సూరి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**రవి కుటుంబ సభ్యులకు నేను అండగా ఉంటా అన్న సీతక్క.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామపంచాయతీ పరిధిలోని ముద్ద బోయిన రవి కుటుంబానికి అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. పసర గ్రామంలో ముద్దబోయిన పెద్ద రవి అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం నాడు వారి 10 వ రోజు దశదిన కార్యక్రమం ఏర్పాటు చేయగా. శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి రవి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరా మర్శించడం జరిగింది. అన్ని విధాలుగా నేను అండగా ఉంటానని మంత్రి సీతక్క వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కనిపించారు. అదేవిధంగా పసర కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బద్దం లింగారెడ్డి ఈ కార్యక్రమానికి రావాలని మంత్రి గారిని చేరాన వానిలో మాట్లాడామని మంత్రి సీతక్క వస్తున్నారని, ఆయన అన్నారు. మేము చరణ వానిలో సంప్రదించగా మంత్రి వచ్చిందని, ఆయన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్, సహకార సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, లక్నవరం మత్స్యశాఖ



శాఖ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగా కల్యాణి , మండల అధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొంధి కిరణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల బిసి సెల్ అధ్య క్షుడు కాడబోయిన రవి, పాయం నారాయణ, గొంధి గోపి, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్, పస్ర గ్రామ యూత్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

*వెంకటాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల పుణ్యమూర్తి రాజయ్య రామక్క దంపతుల కుమార్తె పుణ్యమూర్తి అనూష వివాహము రమాకాంత్ యాదవ్ తో ఆదివారం వైభోగంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైడాకుల అశోక్, జైపాల్ రెడ్డి, సూర్యనారాయణ, బండి శ్రీనివాస్, కొండ తిరుపతి, కట్టుకోల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెండ్ గా కొమురం ప్రభాకర్ ఎన్నిక

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** గిరిజన భవన్ లో ఆదివారం జరిగిన సమావేశంలో ఏఐఏ ఈ ఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోటే రవి ఎఫ్ ఎస్ ఓ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొమురం ప్రభాకర్ నుఎన్నిక చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమురం ప్రభాకర్ ఐటిడిఏ లో పెసా కో ఆర్డినేటర్ గా పనిచేస్తూ ఆదివాసీ హక్కుల కొరకు, ఉద్యోగుల సంక్షేమం కొరకు పనిచేస్తున్నందుకు గాను అతనిని కార్యనిర్వాహక అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి తెలిపారు. ఈ సందర్భంగా కొమురం ప్రభాకర్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికొన్నందుకు అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గౌరవ సలహాదారులు పోదెం క్రిష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఐలబోయిన వీరయ్య , జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, అల్లేమ్ భాస్కర్ కోశాధికారి, సోల్స్ మీడియా ఇంచార్జి చందా మహేశ్, తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# అధిక లోడుతో వెలుతున్న ఇసుక లారీలు సీజ్..

**నిబంధనలు ఉల్లంఘించి ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్న ఎస్ఐ.తాజుద్దీన్.**



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** జిల్లాలో అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్టకు అహర్నిశలు అధికారులు కృషి చేస్తూనే ఉన్న ఇసుక రేసింగ్ కాంట్రాక్టర్ల తీరు మారడం లేదు. తమ స్వలాభం కోసం ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను ధిక్కరిస్తూ ఇసుక అక్రమ రవాణాకు ఆజ్యం పోస్తున్నారు.ఇటువంటి అక్రమార్కుల ఆట కట్టించేందుకు పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీ కేంద్రాలు ఏర్పాటుచేసి ఇసుక లారీల రవాణా వ్యవస్థ పై నిరంతర నిఘా ఉంచారు. అధిక లోడ్ ఇసుకను తరలిస్తున్న13 ఇసుక లారీలను ఏటూరునాగారం పోలిసులు పట్టుకుని సీజ్ చేశారు. ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ కథనం మేరకు జిల్లా ఎస్పీ శభరీష్ అదేశాల మేరకు ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు, ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ అధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణా, ఇసుక రీచ్ లపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించడం జరుగుతుందని అందులో భాగంగానే ఆదివారం రోజున సాయంత్రం సమయంలో చిన్నబోయిన పల్లి వేబ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వీరాపూర్ ఇసుక రీచ్ నుండి వస్తున్న 13 ఇసుక లారీలను తనిఖీ చేయగా ప్రతి లారీలో టన్నున్నర అధీక ఇసుక లోడ్ తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. కాగా నిభందనలు ఉల్లాంఘించి అధీకంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక లారీల ను వెంటనే సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# ఆశ్రమకళాశాలను ఐటిడీఏ పీ ఓ తనిఖీ

*తాడ్వాయి ప్రభాతవార్త(23ఫిబ్రవరి)*

ఇటీవాల ములుగుజిల్లాలోని పేరూర్ ఆశ్రస్కూల్ లో ఓసంఘటన జరిగి సంచలమైంది. ఇలాంటి సంఘటనలు మరెక్కడ ఆశ్రమస్కూల్స్, ఆశ్రమకళాశాలల్లో పునరావృతం కాకుండా ఐటిడీఏ పీ ఓ పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈక్రమంలోనె మండల కేంద్రంలోని గిరిజన కళాశాలను సందర్శించారు. విద్యార్థులు స్టడి అవర్స్ లో అయినందున విద్యార్థులను పలువిషయాలు అడిగితెలుసు కున్నారు. అన్నిగదులలో కరెంటు లేదు. చీకట్లో ఉంటున్నది మాకు ఎందుకు చెప్పులేదని పీ ఓ వార్డన్ ను ప్రశ్నించారు. ట్రాన్స్ పార్మర్ లేనందున కరెంటు అందడంలే దన్నారు. ఇంజనీరింగు అధికారులకు పలుదపాలుగ తెలిపామన్నారు. డి,డి,నిపిలిచి ఈవిషయం వెంటనె పరిష్కరించశన్నారు. ఇంజనీరింగు అధికారులు నిర్లక్షంపై పీ ఓ ఆగ్రాహం వ్యక్తంచేశారు. అదెవిధంగా స్టోర్ రూంను సందర్శించి బియ్యం, వంటసామాగ్రిని పరశీలించి, కూరగాయల గదిలో వాటిని పరశీలించి, కూరగాయలు ఎప్పటికప్పుడు, తాజాగ ఉండాలని వీటితోనె జబ్బులు వస్తున్నాయని ఆవిషయం తెలుసుకోవాలని సూచించారు. స్టేషనరీ వస్తువులు లేవెందని అడిగితె తాడ్వాయు కాలేజికి అందలేదని పీ ఓ దృష్టికి తెచ్చారు. రెండురోజులలో పంపించమని డిడి ని ఆదేశించారు. చిన్నబొయిన పెల్లిఆశ్రమలో,,,, చిన్నబోయినపెల్లి ఆశ్రమ హైస్కూల్ నుసందర్శించారు. విద్యార్థులు స్టడీ అవర్సు లో ఉన్నందున విద్యార్థులతొ పీ ఓ మాట్లాడారు. పలువిషయాలు ఉడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలొ పీ ఓ పాఠశాలను సందర్శించడం పై అవక్కయ్యారు. పరేషాన్ లొయద్దారు. డి డి,ఏటికొప్పాక ఓ లుకూడ ఊహించలేదు. విద్యార్థులు పట్లజాగ్రత్తగా ఉండాలని హెడ్మాస్టర్ ,వార్డెన్లను ఆదేశించారు. పేరూరు సంఘటన పునరావృతం కాకుండా అశ్రద్ధచేయ్యద్దని చెప్పారు. సమస్యలు ఏమి ఉన్నా తనదృష్టికి తెవాలని సూచించారు. అశ్రద్ధచేస్తె ఉపేక్షించేది లేదన్నారు.

# పరకాల రహదారుల సొగసు చూడతరమా !

## అధ్వాన్నంగా డ్రైనేజీలు అంతర్గత రోడ్లు

*(ప్రభాతవార్త పరకాల)*

పరకాల పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాల రోడ్లు, డ్రైనేజీల సొగసు చూడతరమా పురజనులు అంటున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోనూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అధికారం చేపట్టిన ప్రభుత్వం సుమారు 13 నెలలు గడిచిన కనీస సౌకర్యాల కల్పనకు ఇప్పటి దాకా నిధులు కేటాయించి చేపట్టిన అభివృద్ధి లేదు. ఎన్నికల్లో గెలిచిన పరకాల ఎమ్మెల్యే పదవి స్వీకరించిన ఓం ప్రథమంలో దామెర చెరువు మత్తడి నాలా, మమతా నగర్, మాదారం, కోర్టు ఏరియా పరిధిలోని మల్లారెడ్డిపల్లె కాలనీలలో విస్తృతంగా పర్యటించడం గమనార్హం. ఆ సందర్భంగా ప్రధాన సమస్య రహదారి సదుపాయం, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యానికి దర్పణంగా ఉండే అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేయక పోవడం గమనార్హం. మమతా నగర్ ప్రాంతంలో లోతట్టు ఏరియాలో రహదారిలో తుంగ, పిచ్చిమొక్కలు పెరిగిపోయి రోడ్డు మూసుకు పోయింది. ఆ ప్రాంతంలోని నివాసస్థులు తమ స్వంత ఇండ్లను ఖాళీ చేసి ఇతరుల ఇండ్లలో అద్దెకు ఉంటున్నారు. అయినా అధికారులకు పాలకులకు చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదని జనం విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన బీజేపీ మాజీ నర్సంపేట ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గ తనదైన మార్క్ చూపిస్తానని ప్రకటించడం ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.



# కూలి పని చేయలేని స్థితిలో నిరుద్యోగులు

## దుర్భర సంసార జీవితాలు గృహినికి రూ.2500 నిరుద్యోగులకు రూ.4వేలు ఏమాయే?

*(పరకాల ప్రభాత వార్త )*

వయోపరిమితి దాటిన నిరుద్యోగులు కూలి పని చేయలేని స్థితిలో ఉన్నారు. వారికి ఇస్తామని హామీ ఇచ్చిన పాలకులు ఆ పథకాన్ని అమలు పరచడం లేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద గృహిణికి రూ. 2500 లు ఇస్తామని చెప్పి ఏడాది గడిచిన ఇవ్వడం లేదు. నిరుద్యోగులు దెబ్బల జీవనంతో సంసారాన్ని కొనసాగిస్తున్నారు. కెసిఆర్ పాలన కంటే ముందు నుంచి ఉద్యోగాలు నోటిఫికేషన్ లు వెలువడక పోవడంతో అప్పటికి నిరుద్యోగులు ఉద్యోగ అర్హత ను కోల్పోయారు. ప్రస్తుతం వారిది దయనీయ పరిస్థితి. చేతగానితనంతో మంచాన పడిపోయారు. అలాంటి వారి కుటుంబాల గృహిణులకు రూ. 2500 లు అందించాలని జనం కోరుతున్నారు.

నిరుద్యోగ బందు ప్రకటించాలి పరిశ్రమల ఏర్పాట్లు వయసు మలిన నిరుద్యోగుల దుస్థితిని గుర్తించడం లేదని పలువురు అంటున్నారు. దళిత బంధు పథకంలా నిరుద్యోగ బంద్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు. అలా ఆర్థిక సాయం అందించినట్లయితే చేయూత అందించినట్లు అవుతుందని అంటున్నారు. నిరుద్యోగుల్లో కులా, మతం అనే తేడా ఉండదని నిరుద్యోగి అన్నదే ఇక్కడ ప్రదానాంశంగా పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉద్యప్ప పింఛన్లను కూడా తొందరగా ప్రకటించాలని కోరుతున్నారు.

# నేడు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో నేడు (సోమవారం) అన్ని జిల్లాల కలెక్టరేట్ ల ఎదురుగా నిరసన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులందరూ హాజరుకావాలని టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి వి రాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఇండ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని , హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కొత్త అక్రిడేషన్లు వెంటనే జారీ చేయాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను హరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని అలాగే మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట తమ కార్యాలయాల నుంచి ఇంతవరకు ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# నిరుపేద ఆడబిడ్డపెళ్లికి జంగిటి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*

అమ్మ నాన్న లేని నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి పెద్దన్నగా సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జంగిటి విద్యనాథ్ అండగా నిలిచారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో అల్వాల మధు కరుణ కొన్ని సంవత్సరాల



క్రితం మృతిచెందగా తల్లిదండ్రులు లేని అల్వాల ఇందు వివాహానికి సహాయం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్‌ను కోరగా వెంటనే స్పందించి తనవంతు సహాయంగా పదివేల రూపాయలు ఆడబిడ్డ వివాహానికి కానుకగా అందించారు. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యనాథ్ కు పలువురు నాయకులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాలఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మచారి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసారాజశేఖర్, అల్వాల నర్సింగరావు, దాచేపల్లి రాజయ్య, గుర్రపు బాలరాజు, కూరాకుల రవి, కురాకుల సుభాష్, దేవరకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# 3ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్యసేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి డైరెక్టర్లు మల్లారెడ్డి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ గోపిచంద్ లు తెలిపారు. ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత మెగావైద్య శిబిరంను గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 200మందికిపైగా బిపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్లు వేణుగోపాల్, కడారి శ్రీను. శేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 23*

పాలకుర్తి నియోజకవర్గం గౌరవ పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు నూతన



వధూవరులను ఆశీర్వదించిన. మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు ముద్ర బోయిన వెంక న్న రాయపర్తి మండలం: తిరుమలాయపల్లి గ్రామంలోని గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక రేణుక ఎల్లయ్య దంపతుల ఏకైక పుత్రిక అఖిల మనోహర్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి మండల నాయకులు గజవెల్లి రామశేఖర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు:

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి.

*వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.*

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం (24/02/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఒక్క ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

# ఆ జిల్లాల్లో 3 రోజులు వైన్ షాపులు బంద్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా మూడు



రోజులు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని దుకాణదారులను పోలీసులు ఆదేశించారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మద్యం షాపులు బంద్ కానున్నాయి. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, స్టార్ హోటళ్లలోని బార్లు, కల్లు దుకాణాలు క్లోజ్ అవుతాయి.

# రైలుకిందపడి మతిస్థిమితంలేని వ్యక్తి ఆత్మహత్య

*జనగామ టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*

పదేళ్లుగా మతిస్థిమితం సరిగాలేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం ఉదయం నెలకొంది. సంఘటనకు సంబంధించి జనగామ రైల్వేపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జనగామ రైల్వేస్టేషన్ అయ్యప్పస్వామి గుడి సమీపంలోఓ జంజాల స్వామి (38) అనే వ్యక్తి గత పదేళ్లుగా మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో బాధపడుతున్నాడని, జనగామకు వచ్చే కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడగా, సంఘటన తెలిసిన వెంటనే జీఆర్పీ హెచ్‌సీ రమణారెడ్డి, కానిస్టేబుల్ రాఘవేందర్, నరేష్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసునమోదు చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవపరీక్ష నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి సీత**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డా.దనసరి అనసూయ సందర్శించి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈ నెల 26 నుండి 28 వరకు మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, అదనపు బస్సులు, పారిశుద్ధం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జాతరకు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు, భక్తుల కోసం అవసరమైన మేర పందిర్ల ఏర్పాటు, జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్ప కు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# గురుకులాల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**ప్రశ్నపత్రాల రికార్డుల పరిశీలన.**

**జిల్లాలో 89.97 శాతం పరీక్షలకు హాజరైన విద్యార్థులు**

**సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్. పదిలో జిపిఏ పదికి పది ఫలితాలు సాధించాలి**

*వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్న పత్రాల రికార్డులను పరిశీలించారు.



కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం జిల్లాలోని 10 పరీక్ష కేంద్రాల్లో 4200 మంది విద్యార్థులకు గాను 89.97 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల జిల్లా సమన్వయకర్త అపర్ణ తెలిపారు. అనంతరం పరీక్ష కేంద్రం ప్రాంగణంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, మెనూ ప్రకారం అందుతున్న ఆహారం తదితర వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ భయం వీడితే ఏదైనా సాధించగలరని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని, నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదివి పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి, వైస్ ప్రిన్సిపల్ జోత్స్నా ఉన్నారు.

# అభివృద్ధి చెందుతున్న అంబేద్కర్ జంక్షన్....

**అంబేద్కర్ విగ్రహం ఎత్తుపై అరాతీస్తున్న దళిత సంఘాలు....**

**సుందరికరలో నాణ్యత లోపించకుండ్డా చూడాల్సిన భాధ్యత అధికారులదే....**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో ఉన్న అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి కోసం కూడా అధికార యంత్రాంగం రెండున్నర కోట్ల రూపాయలు వెంచినప్పటికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు జంక్షన్ ఇరువైపులా రోడ్లు తీసి వెడల్పు తిస్తున్నప్పటికి ఈ ప్రక్రియ గత రెండు నెలనుండ్డి పనులు చేస్తున్న క్రమములో ఇంతకుముందు రోడ్డు ఇరువైపులా చిన్న చిన్న పండ్ల దుకాణాలు కటింగ్ షాపులు చెప్పుల దుకాణాలు హోటళ్ళు ఉండగా ప్రభుత్వ అధికార యంత్రాంగం వాటిని దాదాపు 150 డబ్బాల వరకు తొలగించారు. వాటిమీద జీవనోపాధి పొందుచున్న కుటుంబాలు చిన్నాభిన్నమై పోయి ఇల్లు గడిపే స్థితి లో లేకుండా పోయాయి. పనులు వేగవంతం పెంచాలి గత నెలరోజుల క్రితం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జంక్షన్ పనులను పై పర్యవేక్షణ చేసి మార్చికల్ల పనులు పూర్తి చెయ్యాలన్నప్పటికి మార్చి 10రోజులు ఉన్నప్పటికీ పనులు మొదటి స్టేజిలో నే ఉంది ఈ పనులు దాదాపు 2 నెలలు అయినా పూర్తి అయ్యే అవకాశాలు తక్కువే.బస్టాండ్ ఎదురుగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్నపటికి స్థానిక తహసీల్దార్ జగత్ సింగ్ ఆధ్వర్యములో దుఖాన సముదాయం షేటర్లు ఏర్పాటు చేసుకొనుటకు మంత్రి వర్యులు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ వీటికి సంబంధిన బస్టాండ్ సమీపంలో షటర్లు ఏర్పాటు చేయుటకు పూర్తి నివేదిక ను ఇచ్చినట్లు అధికారులు తెలిపారు వీటికి సంబంధిన వీ మాకు ఎలాంటి వి అధికారిగా రాలేదని కేవలం బస్టాండ్ సమీపం అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ పూర్తి గా ఐనంక విషయాన్నితెలియపరుస్తమని అధికారులు తెలిపారు సెంటర్ సిద్దిపేట్ కరీంనగర్ వరంగల్ నేషనల్ హైవే ప్రధాన రహదారిలో ఎల్కతుర్తి జంక్షన్ ఉన్నప్పటికీ భూములు ప్లాట్ల రెట్లు కుడ్డా దాదాపు పెరిగి పోతుంది ఈ యొక్క అభివృద్ధి పనుల తోపాటు ఇరువైపులా రోడ్లను తీసి నాణ్యత పై దృష్టి సార్నిచాల ని కూడా అధికారులు ప్లాన్ చేసి ఇచ్చినప్పటికీ సిద్దిపేట వైపులో వెడల్పుని పెంచి కరీంనగర్ వైపులో ఉన్న రోడ్డు ను వెడల్పు తక్కువ చెయ్యడం పై దుమారం లేసిన సంఘటన చోటు చేసుకుంది ఇరువైపుల రోడ్లను సరిగా తీయకుండా కరీంనగర్ టు వరంగల్ మధ్యలో ఉన్న జంక్షన్ అటువైపు తక్కువ తీయడంపై ప్రజలు తీవ్ర ఆందోళన కు గురవుతున్నారు తీసిన మట్టిని అంబేద్కర్ సర్కిల్లో మట్టిని పోయడం వలన అంబేద్కర్ విగ్రహ్నా. చుట్టూ దుమ్ము ధూళి తో నిండి ఉన్నది దీనిని గమనించిన. దళిత సంఘాలు డస్ట్ తో ఉన్న విగ్రహాన్ని చూసి నెవ్వరు పోయి అంబేద్కర్ కు అవమానాలు జరిగయ్యాంటు సబ్ కాంట్రాక్టర్ నీ నిలదీశారు విగ్రహము చుట్టూ మట్టి ని నింపడం వలన అంబేద్కర్ విగ్రహం కింది స్థాయికి చేరుకుంది గమనించిన ప్రజలు బాటసారులు మీడియాకు వివరించారు. అదేవిధంగా అంబేద్కర్ జంక్షన్ లో పనులపై జిల్లా కలెక్టర్ తో పాటు అధికార యంత్రాంగం పనులపై దృష్టిని సార్నిచి నాణ్యతగా ఉండే విధంగా చూడాలని అంబేద్కర్ చుట్టూ పోసిన మట్టిని అదే విధంగా విగ్రాహన్ని ఎత్తు లేపి సర్కిల్ అభివృద్ధిలో పనులలో నాణ్యత తగ్గకుండా చూడాలని ప్రజలు మీడియా ధ్వార కోరుచున్నాను..



# జి బి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ..

**ఘనంగా 286 వ సేవాలాల్ జయంతి వేడుకలు..**

**వరంగల్ ఓ సిటీ నుండి దిన్ దయాళ్ నగర్ వరకు బైక్ ర్యాలీ.**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గోరు బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 286వ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాల్లో భాగంగా గోర్ సేన, గోర్ మలావ్ వెల్ఫేర్ సొసైటీ , ఎల్ హెచ్ పి ఎస్, సేవాలాల్ సేన , పలు ఎస్టి సంఘాలు బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశాయి. ఆదివారము వరంగల్ ఓసిటి నుండి హనుమకొండ దీన్ దయాల్ నగర్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం వరకు బైక్ ర్యాలీ సుమారు 500 మంది కొనసాగింది. ఈ ర్యాలీని గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు, గోర్ సిక్వాడి ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ కున్సోత్ హట్య నాయక్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సద్గురు సేవాలాల్ మహారాజ్ ప్రపంచానికి దిక్సూచిగా ఉన్నారని, ఆనాడు సేవాలాల్ మహారాజ్ అహింసకు దూరంగా, బంజారా తండాలు గుడాలలో బంజారాలను జాగృతి చేసి, చెడు అలవాట్లకు దూరంగా ఉంచారు, చెడువాలకులను దూరం చేసేందుకు, గోరు బంజారాలను ఐక్యం చేసేందుకు సేవాలాల్ మహారాజ్ విశిష్ట కృషి చేశారు. అలాగే తాను చేసిన సేవలను గుర్తు గా ప్రతి ఏడాది నగరంలో భోగ్ బండారో కార్యక్రమం, ర్యాలీ కొనసాగిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించాలని, అలాగే గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు స్పందించి పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. దేశం లోని గోర్ బంజారాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలవడం జరుగుతుందని, అలాగే రిజర్వేషన్లు సైతం వేరుగా ఉన్నాయని భారత అఖండ దేశంలో 14 కోట్ల మంది బంజారా లు ఉన్నారని దేశమంతా ఒకే సాంస్కృతి సాంప్రదాయాలతో ఉన్న తమకు రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వాలు అందర్నీ ఒకే కేటగిరికి తీసుకువచ్చి తమ వాటాలు ఇవ్వాలని, పార్లమెంటులో 14 కోట్ల ఉన్న మాకు సుమారు 70 ఎంపీ సీట్లు కేటాయించాలని కోరారు . ..దీన్ దయాల్ నగర్ లో బండారో గ్రేటర్ లోనీ 31 డివిజన్ దీన్ దయాళ్ నగర్ సే వాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో భోగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొని బంజారాలు ఐక్యంగా ఉండాలని, సేవాలాల్ సూచించిన మార్గంలో నడవాలని అహింస కు వ్యసనానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ , ఆర్డీవో రమేష్ రాథోడ్ , గోర్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణికుమార్ , సంగెం మాజీ జెడ్పిటిసి వీరమ్మ,గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సునావత్ రవీందర్, కోశాధికారి గుగులోత్ తిరుపతి, సహాయ కార్యదర్శి గుగులోతు వినేష్ , గౌరవ అధ్యక్షులు సుందర్, ఎంఈఓ రాము నాయక్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ హుస్సేన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్, సేవల సేన హన్మకొండ అధ్యక్షులు కున్సోత్ మురళి, సిఐ కాశీరాం సంపత్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలపై మాజీ మంత్రి ఎర్రబెల్లి స్పందన

**పాలకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలంలోని శాతపురం గుండా వెళ్లే 4ఎల్ కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లలేక ఎండిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం అటువైపు



వెళుతున్న మాజీ మంత్రివర్యులతో రైతులు తమ గోడు వెళ్ళబోసుకోగా వారి సమస్య తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధించిన అధికారులతో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో నీళ్ల వచ్చేలాగా చూడాలని అధికారులను ఫోన్లో విజ్ఞప్తి చేశారు. గతంలో ఎండాకాలం కూడా చెరువులు మత్తడిపడేవని, కాంగ్రెస్ రావడంతోనే కష్టాలు తప్పవని అన్నారు. నియోజకవర్గంలో సుమారు వేయిఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్ల విడుదల చేయాలని ఎర్రబెల్లి కోరారు. రైతులు అధైర్యపడద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## రేపుజరిగే మహాచండీ యాగం విజయవంతం చేయాలి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

ఈ నెల25(మంగళవారం)న నిర్వంహిచే మహచండీ యాగంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహకులు ఎద్దు ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బచ్చన్నపేట మండలకేంద్రం శివారు గ్రామమైన ఎద్దుగుడెం(రాంనగర్) శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం సప్తమ వార్షికోత్సవం సందర్భంగా 111హోమ గుండాలతొ కూడిన మహచండీ యాగంను వైదిక నిర్వహకులు కొడకండ్ల రాధాకృష్ణ శర్మ, గ్రామపురోహితుల అర్చపల్లి శ్రీకృష్ణశర్మ నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 25న భక్తులందరూ అధికసంఖ్యలో పాల్గొని మహాచండీయాగం విజయవంతం చేయాలని కోరారు. యగ్నంలో పాల్గొనే దంపతులు శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం కమిటి వారిని సంప్రదించాలని కోరారు.

## అ"పూర్వం" విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. బచ్చన్నపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన 2005-06 పదవతరగతి విద్యార్థులంతా ఒక్కచోట చేరారు. బడిలో తాము చదువుకున్న జ్ఞాపకాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీవితంలో వచ్చేకష్టాలను నిచ్చెనలుగా మార్చుకొని ఎదగాలని సూచించారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పిల్లల పెంపకంపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పూర్మ విద్యార్థుల సమ్మేళనం అనేది కేవలం వేడుకగా ఉండొద్దని, తోటి విద్యార్థులకు, చదువుకున్న బడికి తోచినంత సాయం చేసేలా ఉండాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు డీవీఎల్ఎన్ మూర్తి, మురళి, రాజేందర్, హిమబిందు, పి.చంద్రశేఖర్ రావు, బి.ఆంజనేయులు, పృద్వీరాజ్, బాలకిషన్, సురేశ్ బాబు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు శ్రీకాంత్‌రెడ్డి, కవిత, రమేశ్ రెడ్డి, షరీఫ్, జి.నాగరాజు, డి.నాగరాజు, సురేశ్, చంద్రశేఖర్, రమాతార పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా అణిచివేత పై చెక్ పోస్ట్ ల తనిఖీ

### -- జోనల్ డిసిపి సలీమా

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ఆదివారం కమలాపూర్ మండల ప్రాంతంలో జోనల్ డిసిపి సలీమా అక్రమ ఇసుక రవాణా అణిచివేత పై చెక్ పోస్ట్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. ఇసుక రవాణాను పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి స్థాపించబడిన అంబాల, భీంపెల్లి క్రాస్ రోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన





చెక్‌పోస్టులపై ఈ తనిఖీ చేపట్టారు. తనిఖీ సమయంలో డిసిపి సలీమా చెక్ పోస్టులను పరిశీలించారు. అక్రమ ఇసుక రవాణాను నివారించడానికి విధానాలను సమీక్షించారు. ఇసుక మైనింగ్ కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందిన అంబాల, నెరేళ్ళ వాగు ప్రాంతాలను కూడా ఆమె పరిశీలించింది. తనిఖీ తరువాత డిసిపి సలీమా చెక్ పోస్ట్ లను బలోపేతం చేయడానికి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూసుకోవటానికి అధికారులకు సూచనలు జారీ చేశారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను నివారించడానికి ఈ ప్రాంతంలో కఠినమైన అప్రమత్తత అమలు యొక్క అవసరాన్ని ఆమె వివరించి చెప్పింది. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**-- భీంపల్లిలో అక్రమ ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు పట్టివేత...**

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామ శివారులో అవసరమైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సిఐ హరికృష్ణ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఈనెల 27 న జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజాస్వామిక వాదులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, ఫాసిస్టు బిజెపి ని ఓడించాలని అన్నారు. సమగ్ర కుల గణన ద్వారా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లకు కృషి చేస్తున్న కాంగ్రెస్ కు అండగా వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, నాయకులు మోరె గణేష్, కర్రె సతీష్ యాదవ్, పల్లెర్ల శ్రీనివాస్, సయ్యద్, పర్లపెల్లి శ్రీలత, అనిల్, శ్యాం, తీర్థాల కుమార్, జంపన్న, శ్రీకాంత్, ప్రభాస్, కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి సరోత్తంరెడ్డి

**నర్మెట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

టిపియుఎస్ బలపరిచిన అభ్యర్థి పులిసరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిపియూఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చల్ల తిరుపతిరెడ్డి వంగ మల్లారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూసిని వేణుగోపాల్ ఆదివారం నర్మట మండలంలో వివిధ గ్రామాలలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఉపాధ్యాయుల సమస్యలపట్ల జీవోలపట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి సరోత్తంరెడ్డి అలాంటి వారికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తప్పేట్ల సిద్దులు భక్తులు నరేందర్ పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి..

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీ అందిద్దాం..

### కాంగ్రెస్ నేత ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ.. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలైన కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించిన ముఖ్య ఎన్నిక అని, నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటేడ్ మోడల్ స్కూల్ మంజూరు చేపిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తే, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులతో పాటు 317 జివోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్సర్ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పనకు కాంగ్రెస్ ప్రభుత వ్ం చిత్తశుద్ధిగా ఉందని, ఇటీవల దావోస్ పర్యటనలో లక్ష డబ్బైవేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు లభిస్తున్నాయన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నేడు సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించే పట్టభద్రుల కరీంనగర్ బహిరంగ సభను పట్టభద్రులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, దేశిని కోటి, పుల్లూరి సదానందం, నేరేళ్ల మహేందర్, ఇమ్రాన్, లంకదాసరి లావణ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ఒపాల్గొన్నారు.



## సోలార్ సొల్యూషన్స్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో ఆదివారం సోలార్ సొల్యూషన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని కోటేశ్వర రావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

దంతాలను ఆరోగ్యకరంగా ఉంచుకున్నప్పుడే మానవుడి పూర్తి ఆరోగ్యవంతుడవుతాడని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా అన్నారు. ఆదివారం పట్టణంలోని సిరి డెంటల్ ఆసుపత్రిని డా.సీతల్ ఆధ్వర్యంలో వేదపండితుల ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవుని జీవనశైలిలో రోజు రోజు ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని దీంతో కాలుష్య ప్రభావం మానవుని దంతాలపై పడి పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆ సమస్యలను సూక్ష్మ దశలోనే ప్రత్యేక దంతనిపుణులతో పరిష్కరించుకోవడం ద్వారా పెను ఆరోగ్య సమస్యలు రాకుండా



ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చున్నారు. సిరి డెంటల్ నర్సంపేట నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలను అందించి పలువురి మన్ననలను పొందాలని వారు ఆకాంక్షించారు. అనంతరం వారు సిరి ఫ్యాషన్ డిజైనర్ బొటానిక్ వస్త్ర నిలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలకోటి ఫణికుమార్, సైఫా సురేష్, దొడ్డ రవీందర్, రాధికగుప్తా, వజినపెల్లి వెంకటేశ్వర్లు, శారద, వంగేటి గోవర్ధన్ గుప్తా, శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, చకిలం కృష్ణమూర్తి, శారద బాల్నె సర్వేషం, దుబ్బ రమేష్, అంజనేయులు బాల భాస్కర్‌గుప్తా, శింగిరికొండ వేణుగోపాల్‌గుప్తా, తిరుపతిరెడ్డి, పలు గ్రామాల నుండి ప్రజలు వ్యాపార స్తులు తదిత రులు పాల్గొన్నారు.




## రాణి రుద్రమరెడ్డి, రాణా ప్రతాప్‌రెడ్డిని పరామర్శించిన బండి సంజయ్

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డిని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్‌రెడ్డిల తల్లి గోగుల జయశ్రీ ఇటీవల మృతిచెందగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. మృతిపట్ల తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్‌రెడ్డి, రత్నం సతీష్‌షా, ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



విద్యా ఉపాధ్యాయ రంగాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పంజాల వెంకట్‌గౌడ్, మద్దికాయల రాంబాబులు అన్నారు. విద్యా ఉపాధ్యా రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలు మూడు కేటగిరిలో వ్యవస్థాపరమైన సమస్యలు విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవస్థాపరమైన సమస్యలో ప్రధానమైనవి కంట్రిబ్యూటరి పెన్షన్ విధానం రద్దు చేయాలని ప్రస్తుత ప్రభుత్వము వేతన సవరణ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, కూడా ఉద్యోగ ఉపాధ్యాయులు ఆశిస్తున్నారని, ఇక విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలో ప్రధానమైనది మానిటరింగ్ అధికారులు లేకపోవడం మానిటరింగ్ వ్యవస్థలో అత్యంత కీలకంగా వివరించేది మండల విద్యాధికారులు రాష్ట్ర మొత్తం మీద రెగ్యూలర్గా మండల విద్యాధికారులు పనిచేస్తున్న వారి సంఖ్యను వేల మీద లెక్కించవచ్చని, మిగతా స్థానాలన్నీ ఖాళీగా ఉన్నాయి. గతంలో మండల నోడల్ అధికారులుగా పనిచేసిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ స్థానాల్లో మండల విద్యాధికారులుగా పూర్తి అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికల్లో తగిన వ్యక్తిని ఎన్నుకోవాలని ఉపాధ్యాయ సంఘాలకు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్ష ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, తెటు రమేష్, నర్సంపేట డివిజన్ బాధ్యులు, సంఘాల మహేందర్, గవర్‌సింగ్, సోమేశ్వర రాజు, రామకృష్ణగౌడ్, సాంబరాతి, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు కోల విజయ్‌తల్లి కోల రాజమ్మ ఆదివారం మృతిచెందిది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ గ్రామానికి చేరుకున్న నాయకులతో కలిసి మృతదేహాంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అ్యక్షులు తాల్లపెల్లి నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మాజీ ఎంపిటిసి ఈర్యానాయక్, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పదనంమ్, బొంత శ్రీను, జోరు వీరయ్యగౌడ్, జయేందర్‌రెడ్డి, లక్క రాజు, జెట్టబోయిన బద్రి గుగులోతు నాని, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



నెక్కొండ మండలం పనికర శివారులోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ దేవాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మాజీ జడ్పిటిసి బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, ఏఈబీ బండి శివకుమార్, గుడి పూజారి చెవ్వ బిక్షపతి, యాదవ సంఘం పెద్దమనిషి బట్టు కొమురయ్య, చంద్రుగొండ కాంగ్రెస్ నాయకులు తమిశెట్టి సాంబయ్య, సంగాని మధూకర్, వద్దె సురేష్, మామిళ్ల మల్లారెడ్డి, బక్కి కుమారస్వామి, శేఖర్, బత్తిని శ్రీధర్, నల్లపు రాజేందర్ పాల్గొన్నారు.

## సిద్దార్థలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సిద్దార్థ గురుకులంలో 2003-04లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు స్నేహితులు పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా తాము పాఠశాలలో గడిపిన చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. 20 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు ఒక చోట కలుసుకోవడం సంతోషభరితంగా సాగింది. అనంతరం ఆనాడు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో కప్పి, శీల్డులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, నాటి ప్రధానోపాధ్యాయులు మోతె ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు రాజోజు రవీందర్, నూనె రాములు, బియ్యాల సతీష్, దూపటి సుధాకర్, యాకుబ్‌రెడ్డి, శ్రీనివాస్, సుభాషిణి, లక్ష్మణ్, నిజాం, కుమారస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్, యుగేందర్, సుధాకర్‌రావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## సంత్‌గాడ్గే బాబామహరాజ్ జయంతి

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



సంత్ గాడ్గే బాబా మహరాజ్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఖమ్మంపాటి పుల్లారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పుల్లారావు మాట్లాడుతూ భారతదేశంలోని మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ఒక భారతీయ సన్యాసి, సంఘ సంస్కర్త, సంచార బిక్షువు మహారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తన భక్తుల సహకారం తీసుకొని వారం వారి పండుగలు నిర్వహించేవారు. గ్రామాలలో శుభ్రత తోటి వారికి సాయపడే లక్షణం సేవ వంటి వాటిని ప్రచారం చేస్తూండేవారు. భారతదేశ వ్యాప్తంగా వివిధ రాజకీయ పక్షాలు సేవా సంఘాలు ఆయన స్ఫూర్తిగా స్వీకరించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్, గుగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి హరిశంకర్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాల రాము, సీనియర్ నాయకుడు మల్లయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు శేఖర్, బానోతు రమేష్‌నాయక్, దౌరప్పుల శ్రీను, రాజ్‌కుమార్, పావిడాల రమేష్, కొండయ్య, లక్ష్మి, నర్సయ్య, రమేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

దుగ్గొండి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన కొలుగూరి సుమన్ తండ్రి కొలుగూరి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందారు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాబు, నాయకులు లక్ష్మణ్‌నాయక్, ఒలిగె నర్సింగరావు, పొన్నం జనార్ధన్, రవి, తిరుపతి, అనిల్, ప్రకాష్ పాల్గొన్నారు.

## కేటీకే ఒకటవ గనిలో కార్మికుల క్రికెట్ మ్యాచ్

భూపాలపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని అంబేద్కర్ గ్రౌండ్ లో ఆదివారం మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జి గడిపే చక్రపాణి పర్యవేక్షణలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గని మేనేజర్ తిరుపతి, సీనియర్ అండర్ మేనేజర్ రాజా రవితేజ హాజరై మొదటి మ్యాచ్ ను ప్రారంభం చేశారు . 5 టీమ్ లు గా అన్ని డిపార్ట్ మెంట్ లు, అన్ని షిఫ్ట్ లు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. డ్యూటీ లో ఎంతో ఒత్తిడి కి దూరంగా ఉండటం కోసం అందరూ ఇలా కలసి ఆటలు ఆడి వారి ఒత్తిడిని తగ్గించడం వలన వారి ఆరోగ్యాలు బాగుంటాయని, కుటుంబాలతో సంతోషంగా ఉంటారని మరియు గనిలో ఇప్పటికి 72శాతం ఉత్పత్తి సాధించిందని ఇంకా 45 రోజులు ప్రొడక్షన్ కోసం ఉన్నాయనీ అబ్సెంటిసం తగ్గించి అందరు సేఫ్టీ తో డ్యూటీ చేయాలని గని మేనేజర్ తిరుపతి గారు వివరించారు. మ్యాచ్ కి అతిథులు గా మేనేజర్ రావడం మాకు చాలా సంతోషంగా ఉందని కార్మికులు చెప్పడం జరిగింది. కెప్టెన్ లు రిలేడి నుండి హుస్సేన్ రిలే ఏ నుండి దుర్గా రాజ్, రిలేబి నుండి సాదిక్, రిలేసి నుండి వంగ రాము, ఈ అండ్ ఎం నుండి శివ టీం లు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యత తీసుకున్న ఎలక్ట్రీషియన్లు రాకేష్, గౌతంకుమార్ , దుర్గా రాజ్ , శివ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్

గణపురం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

టిఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య జరిగిందని భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేపాక రాజేందర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన నాగెల్లి రాజలింగమూర్తి హత్య బి ఆర్ ఎస్ పార్టీ కుట్రేనని. నాగెల్లి రాజలింగమూర్తి హత్య భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అనుచరుడు. భూపాలపల్లి మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబుకు సంబంధం ఉందని ఈ హత్యలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు మాజీ సీఎం కేసీఆర్ కనుసన్నల్లో హత్య జరిగిందని ఇట్లాంటి హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు ఇది కేవలం కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిని ప్రశ్నించినందుకే హత్య చేయడం జరిగిందని విమర్శించారు హత్యలో ఎంత పెద్ద నాయకులు ఉన్నా . పూర్తిస్థాయి విచారణ జరిపి నేరస్తులను కఠినంగా శిక్షించి రాజలింగమూర్తి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ గౌడ్. సీనియర్ నాయకులు బోనాల రాజమోళి మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ. మాజీ ఎంపీటీసీ దూదయ్య. మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ సీనియర్ నాయకులు ఇమ్మడి వెంకటేశ్వర్లు. దూడపాక దుర్గయ్య. మాజీ వార్డ్ మెంబర్ లు గంధం ఉదయాకర్ మోటం రాజేష్ యూత్ నాయకులు దిండు రమేష్. తదితరులు పాల్గొన్నారు.



## అసత్య ఆరోపణలు మానుకోవాలి

### ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి పసునుటి రాజేందర్

కోల్ బెల్ట్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అల్లుడు రాబర్ట్ వదేరా పై బి ఎం ఎస్ కేంద్ర కమిటీ నాయకులు లక్ష్మారెడ్డి చేసిన అసత్య ఆరోపణలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పసునూటి రాజేందర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 12న జరిగిన ఏబీకేఎంఎస్ సమావేశంలో చివరి రోజున కేంద్ర బొగ్గు శాఖ మంత్రి వర్యులు జి కిషన్ రెడ్డి సమక్షంలో బీఎంఎస్ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా పై అసత్య ఆరోపణలను చేశారని, ఒక సీనియర్ నాయకుడిగా సీఎం పి ఎఫ్ ఓ లో బి ఓ టి సభ్యులుగా ఉండి వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేయటం సారి కాదని . వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. అసలు డి హెచ్ ఎఫ్ ఎల్ లో పెట్టుబడి 2015లో జరిగిందని, ఆ సమయంలో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం లేదని ఎన్డీఏ ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. బి ఓ టి సభ్యుడిగా ఉన్న మీరు డిహెచ్ఎఫ్ఎల్ లో పెట్టుబడి ఎవరి హయాంలో జరిగిందో తెలుసుకోవాలని హితవు పలికారు. 2019లో ఈ విషయం వెలుగులోకి వచ్చినప్పుడు, ఎం చేశారో చెప్పాలని 10 ఏళ్ళు గా సీబీఐ తో ఎందుకు దర్యాప్తు చేయించలేదో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకొని సీబీఐ తో విచారణ జరిపించాలి లేని పక్షంలో ఐ ఎన్ టి యు సి పక్షాన కార్మికుల కోసం బిఎంఎస్ మరియు కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు. ఇక పోతే పదేళ్ల కేంద్రం లో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బొగ్గు గని కార్మికులకు ఏం చేసిందో చెప్పాలని , 197273 లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ విప్లవాత్మకమైన సంస్కరణల వల్ల బొగ్గు గనుల జాతీయకరణ, కార్మికుల వేతన సవరణ , సామాజిక భద్రత , ఉద్యోగ భద్రత కార్మికుల సంక్షేమం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి ఇలాంటి అసత్య ఆరోపణలు మాని కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు సిరంగి రాజయ్య , బ్రాంచ్ సెక్రటరీలు కే.శంకర్ , రమేష్. రవి కిరణ్ పిట్ సెక్రటరీ లు పి.కృష్ణ ,కె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు

### 26 నుండి 28 వరకు కార్యక్రమాలు

### 26న శివ కళ్యాణ మహోత్సవం,

### 27న అన్నపూజ 28 స్వామి వారి ఊరేగింపు

### భారీ ఏర్పాట్లు చేస్తున్న కోటగుళ్లు పరిరక్షణ కమిటీ

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 26 బుధవారం నుండి 28 శుక్రవారం వరకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 26న ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్, నాగరాజులు కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు మొదట గణపతి పూజతో పూజలు ప్రారంభం కానున్నాయి. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8 గంటలకు శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు 27 గురువారం ఉదయం స్వామివారికి మహా అన్నపూజ, 28 శుక్రవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపు జరగనుంది. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయ శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు హాజరు కానుండగా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.




## ప్రశాంతంగా ముగిసిన టీజీ సెట్ పరీక్ష

చిట్యాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :



మండలంలో ఆదివారం నిర్వహించిన టిజీ సెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల రెండు సెంటర్లను ఏర్పాటు చేశారు. మోడల్ స్కూల్లో 357 విద్యార్థులకు గాను 352 మంది విద్యార్థు లు హాజరయ్యారని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 675 మంది విద్యార్థులకు గాను 661 హాజరైనట్లు జిల్లా కోఆర్డినేటర్ గోల్కొండ బిక్షపతి తెలిపారు. రెండు సెంటర్లలో 18 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం సహకరించిన ఉపాధ్యాయులకు, పోలీస్ సిబ్బందికి , తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ సేవలు అభినందనీయం

### విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు చేర్చిన ఏఎస్ఐ సమ్మిరెడ్డి

చిట్యాల, ఫిబ్రవరి 23 ప్రభాత వార్త :



మండల కేంద్రంలో ఆదివారం టీజీ సెట్ పరీక్ష రెండు కేంద్రాలలో నిర్వహించారు. మోడల్ స్కూల్లో పరీక్ష రాయవలసిన విద్యార్థులు కొంతమంది సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు వచ్చారు. సమయం దగ్గర పడుతుండగా తమ హాల్ టికెట్ నెంబర్ సెంటర్ లో లేకపోవడంతో అయోమయానికి గురయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తుకు వచ్చిన ఏఎస్ఐ సమ్మిరెడ్డి విద్యార్థుల పరిస్థితిని గమనించి, అక్కడి నుండి తమ సొంత వాహనాల్లో మోడల్ స్కూల్ సెంటర్ కి చేర్చారు. పోలీసు సేవల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు వ్యక్తం చేసి, కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు నాగరాజు, రమణ తదితరులు ఉన్నారు. విద్యార్థులను సమయానికి పరీక్షా కేంద్రానికి చేరవేసిన పోలీసులను స్థానికులు వేనోళ్ళ కొనియాడారు.

## మృతి చెందిన డిఎల్ఆర్ కార్మికుల కుటుంబానికి ఆర్థిక చేయూత

రుద్రంపూర్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం లో ఆర్ సి హెచ్ పి లోని సింగరేణి కార్మికులు, డిఎల్ఆర్ కార్మికులు ఎప్పుడు ముందు ఉంటారని చెప్పడంలో ఏలాంటి సందేహం లేదని మానవత్వానికి నిలువుటద్దం మా ఉద్యోగులని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్ సి హెచ్ పి, హెచ్ ఓ డి కరిముల్లా అన్నారు ఆర్ సి హెచ్ పి లో యాడ్ క్లీనింగ్ డిఎల్ఆర్ కార్మికుడిగా విధులు నిర్వహించిన సీతంపేట బంజరకు చెందిన బానోత్ వీరు ఇటీవల మృతి చెందాడు వారి కుటుంబానికి తమకు తోచిన ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉండాలని భావించి ఆర్ సి హెచ్ పి లో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు తమ వంతుగా నగదును వారి కుటుంబానికి అందించాలని ఉద్దేశంతో 30 వేల రూపాయల నగదును స్వచ్ఛందంగా పోగుచేసి వారి కుటుంబ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ ఈగ క్రాంతి, అంతోటి నాగేశ్వరరావు, సోలా నాగేశ్వరరావు, శంకర్ బాబు కాంటాక్ట్ కార్మికులు మోతిలాల్, రమేష్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# దొంగతనం కేసును 5గంటల్లోనే చేదించిన మానుకోట పోలీసులు

*మహబూబాబాద్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:* మహబూబాబాద్ పట్టణంలోని మార్వాడి బజార్‌లో నివాసం ఉండే కొండ్లె సాయిప్రసన్న ఇంట్లో దొంగతనం జరిగిన ఐదు గంటల్లోనే మహబూబాబాద్ పోలీసులు కేసును చేదించి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. మహబూబాబాద్ టౌన్ పోలీసులు, సిసిఎస్ పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని మార్వాడి బజార్‌లో ఉంటున్న కొండ్లె సాయిప్రసన్న శనివారం రాత్రి నిద్రించే సమయంలో గాలి కొరకు తలపులు తీసి మెస్‌డోర్‌ను పెట్టి పడుకున్నారు. ఈ క్రమంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడలో ఉన్న బంగార పెస్తెల తాడు, రూ.5వేల నగదును అపహరించుకపోయాడని ఆదివారం ఉదయం 10గంటలకు ఆమె పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు నాలుగు టీంలుగా విడిపోయి మార్వాడి బజార్‌లో ఉన్న సీసీ కెమెరాలను చెక్‌చేయగా అందులో పాత నేరస్తుడు కోట్ల ముత్యాల్‌రావు నిన్న రాత్రి ఆ బజార్‌లో తిరిగినట్లుగా కనబడడంతో అతను ఉంటున్న దర్గాతండాకు వెళ్లి పట్టుకొని విచారించగా మానుకోట లోని మార్వాడి బజార్‌లో సాయిప్రసన్న ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడన్నారు. అతను జల్సాలకు అలవాటు పడి మార్వాడి బజార్‌లోని ఇంట్లో నిద్రిస్తున్న కొండ్లె సాయిప్రసన్న మెడలో బంగారు పుస్తెల తాడును కత్తిరించి ఇంట్లో ఉన్న రూ.5వేలను దొంగలించినట్లు తెలిపాడు. దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

నిందితుని వద్ద నుండి ఒక సైకిల్, పుస్తెల తాడు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి మొత్తం విలువ రూ.2,12,000/- ఉంటుందని తెలిపారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, సిసిఎస్ ఎస్సైలు ఎస్‌కె తాహెర్‌బాబా, బి.గోపి, టౌన్ ఎస్సై విజయ్‌కుమార్, కె.శివ, క్రైమ్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బందని జిల్లా ఎస్పి అభినందించారు.

## ఇటుక బట్టీల్లో యదేచ్చగా కలప వాడకం

**-చూసి చూడనట్లు ఉన్న అధికారులు**

*బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*



మండలంలోని కొన్ని ఇటుక బట్టిలు రిజర్వ్ ఫారెస్ట్ దగ్గర్లో బయ్యారం పెద్దచెరువు అలుగు సమీపాన ఆరు,ఏడు బట్టీలకు కలపను వాడుతూ ఇటుకలను తయారు చేస్తున్నారు. బట్టీలకు ఆనుకొని రిజర్వ్ ఫారెస్ట్ ఉండడంతో ఇటుక బట్టీల వారు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. టింబర్ డిపోల నుండి కలపను వాడుతున్నామంటూ చెబుతూనే అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అక్రమ కలపను వాడుతూ పర్యావరణానికి ముప్పు తెస్తున్నారని పలువురు ఆరోపించారు. మండలంలో ఏదైనా పచ్చని చెట్టు తొలగించాలంటే దానిపై సవాలక్ష కొర్రీలు, ఆంక్షలు పెట్టే అధికారులు పచ్చని వేప, ఇతర చెట్లను తొలగిస్తూ ఇతర పచ్చి కలపను వాడుతున్నా అటువైపు కూడా అటవీశాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై పులువురు విమర్శిస్తున్నారు. దీంతో కొందరు ఇటుక బట్టీల యజమానులు కలప వాడకుండా కలప వాడే ఇటుక బట్టీల వారితో తలనొప్పులు అందరికి తీసుకొస్తున్నట్లు వాపోతున్నారు.

దీనిపై ఎఫ్ఆర్ఓ సువర్చలను వివరణ కోరగా ఇటుక బట్టీల్లో అక్రమంగా పచ్చి కలప, అటవీ కలప వాడినట్లు కనపడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బట్టీలలో కలప వాడుతున్నట్లు మా దృష్టికి రాలేదని దీనిపై కొత్తపేట డిఆర్ఓ రమేష్ చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## ముంగి రమేష్ సేవలు స్ఫూర్తిదాయకం

*గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:*

సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డుసభ్యులు, మద్దివంచ గ్రామశాఖ మాజి కార్యదర్శి ముంగి రమేష్ చేసిన సేవలు మరువలేనవని, ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని మండల మాజివైస్‌ఎంపిపి, పార్టీ రాష్ట్రసమితిసభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. ముంగిరమేష్ 9వ వర్థంతి సందర్భంగా స్తూపంవద్ద ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి గ్రామకార్యదర్శిగా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిననాడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అన్నారు. ఆయన ప్రజలకోసం చేసిన త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన జరిగిన వర్థంతి కార్యక్రమంలో పార్టీ మండల సహాయకార్యదర్శి రాగం రమేష్, మేకపోతుల వెంకన్న, రాగం కృష్ణయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, రాగం పుల్లయ్య, చౌకాల భిక్షం, సర్వర్‌మియా, దాదేమియా, రాగం కృష్ణ, బైరి శ్రీనివాస్, సయ్యద్ గౌస్‌పాషా, దూపాటి ప్రవీణ్, తదితరులున్నారు.



## మాజీ వార్డు కౌన్సిలర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ మున్సిపాలిటి మాజీ వార్డు కౌన్సిలర్ చౌడవరపు రంగన్న ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. రంగన్న త్వరగా కోలుకొని తిరిగి ప్రజల్లోకి వెళ్ళి ప్రజా సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఆయన వెంట రవినాయక్, నాయకులు ఉన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయండి

**-సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి.నాగయ్య**

*గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:*

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, తెలంగాణ రాష్ట్రప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి. నాగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవిభజన చట్టంలో పెర్కొన్నట్లుగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపన విషయమై బడ్జెట్ కెటాయింపు చేయడంలో ఈసారికూడ రాష్ట్రప్రజలకు కేంద్రప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు. రాష్ట్రం నుండి ఎనిమిదిమంది ఎంపిలుగా ప్రజలు గెలుపించుకున్నా బడ్జెట్ కెటాయింపులో కృషిచేయకపోవడం, బిజెపి పాలిత రాష్ట్రాలకు అధికబడ్జెట్ కెటాయించడం తెలంగాణ రాష్ట్రంపై సవితితల్లి ప్రేమ చూపడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైందని, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్దంకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవిందు, మల్లెల నాగమణి, కందునూరి ఈశ్వరలింగం, బొబ్బా ఉపేందర్, తాళ్ళపల్లి రమా, చింత మౌనిక, బాగం లోకేశ్వరావు, కైబాబు, చింతబాబు, కుంట రామకృష్ణ, షేక్ మౌలానా, తదితరులున్నారు.




# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## పింగలి శ్రీపాల్‌రెడ్డి గెలుపుతోనే సమస్యల పరిష్కారం

*బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*



ఈ నెల 27న జరిగే నల్గొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్‌టియు అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ శాఖ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ అన్నారు. మీ అమూల్యమైన ఓటును సీరియల్ నెంబర్ 16లో పింగలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. వారిని గెలిపిస్తే హామిలను నెరవేరుస్తారని, సిపిఎస్ రద్దు, 2003ఉపాద్యాయులకు ఓపిఎస్ వర్తింపు, మంచి ఫిట్‌మెంట్‌తో కూడిన పిఆర్‌సి, క్వార్టర్లీ ప్రమోషన్లు, ఏకీకృత సర్వీస్ నిబందనలు, ఉపాద్యాయ అద్యాపకులు, కాంట్రాక్ట్ టీచర్లకు నూతన హెల్త్‌కార్డులు, టైంటేబుల్ మార్పు వంటి హామిల అమలుకై కృషిచేస్తారని తెలిపారు.

## ఆల్ ఇండియా లెవల్ సిల్వర్ మెడల్ అందుకున్న అంజయ్య

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*



గత రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటిలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎస్.పి రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ వారి ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకొని ఈ నెల 10నుండి 15వరకు ఝార్ఖాండ్ రాష్ట్రం రాంచిలో జరిగిన 68వ ఆల్‌ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో యాంటీ సబటేజ్ చెక్‌రూమ్ సెర్చ్ విభాగం విఐపి, వివిఐపి ఉండే నివాసంలో ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూసే విధానంలో తెలంగాణ రాష్ట్రం తరుపు అందజయ్య సిల్వర్ మెడల్ సాదించారు. ఈ సమేరకు రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రత్యేకంగా అభినందించి మెడల్‌ను అందజేశారు.

## ఎమ్మెల్సీ సుందర్‌రాజ్ యాదవ్‌ను గెలిపిలించాలి

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*

త్వరలో జరుగబోయే నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి వాదాన్ని బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్‌యాదవ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనరల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుండి అశోక్, జెట్టి యాకయ్యల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని ఓటర్ల ఇంటింటి ప్రచారం చేశామన్నారు. రాజ్‌యాదవ్‌ను గెలిపిస్తే బిసిలను గెలిపించినట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో సింగారపు రామకృష్ణ, రాజు, చిరంజీవి, రామకృష్ణ, కృష్ణ, ప్రతాప్, అనిల్, రాజు, రామచందర్, సాయిమల్లు, రవీందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# టీజీ సెట్ పరిక్షా కేంద్రంను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*

నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన టీ జీ సెట్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి, 6,7,8,9 తరగతులకు సంబంధించి బ్యాక్ లాక్స్ కొరకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ





సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోని అన్ని తరగతులకు పరిశీలించి, విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని గమనించారు. విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి 460 మంది విద్యార్థులు కేటాయించగా అందులో 444 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.

## ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీ పంచాయతీ సీతానగర్ కాలనీలో ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలు ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగాయి. చివరోజు ఆదివారం ప్రతిష్టాంగ హోమము, నిత్యపూజ, రత్నన్యాసం, యంత్ర, విగ్రహప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ట వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వా లవిగ్రహప్రతిష్ట పూజల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. వందలాది మంది మహిళలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో విగ్రహప్రతిష్ట ఉత్సవ కమిటీ సభ్యులు నామేపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ కృష్ణ, సిరికొండ రవి, కెలోత్ ప్రేమ్ కుమార్, బిమానపల్లి జయమ్మ, గుగులోత్ శంకర్, చల్లు వెంకన్న, మహేష్, రౌతు రామారావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఏడీఈ వెంకటేశ్వరరావు, గంధం నర్సింహారావు, శ్రీకాంత్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి కృషిచేసిన" కృష్ణమూర్తి"

### నేడు గంగారంలో రాచమల్ల దశదిన కార్యక్రమం..

*సత్తుపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ స్వర్గీయ జలగం వెంగళరావు కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ రాచమల్ల కృష్ణమూర్తి నాడు గంగారం సర్పంచ్ గా పదవిలో బిసి దళిత గిరిజన పేద బడుగుబలహీన బీసీ వర్గాల ప్రజలకు గూడు లేని వారికి ఇందిరమ్మ గృహాలను ఏర్పాటు చేసి నీడ కల్పించారు. అదేవిధంగా పంచాయతీకి వచ్చినటువంటి నిధులతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించారు. అనంతరం ప్రభుత్వఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యా అవకాశాన్ని కల్పించి వారిని ఉన్నత స్థానానికి తీసుకొచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు పట్ల ఆసక్తిని కల్పిస్తూ వారిని మండల జిల్లా రాష్ట్రస్థాయి లో రాణించే విధంగా తీర్చిదిద్ది పాఠశాలలో పేరు తెచ్చుకోవడంతో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమూర్తి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు తీసుకొని ఉపాధ్యాయ వృత్తికే పేరు తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో గంగారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ గా రాచమల్ల కృష్ణమూర్తి కొనసాగుతున్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యం గురై తాను మరణానంతరం నేత్రాలను ఇతరులకు దానంగా ఇవ్వాలని రాతపూర్వకంగా కుటుంబీకులకు తెలియజేసిన కృష్ణమూర్తి సూచన మేరకు వారి కుమారులు నేత్రాలను సైతం ఖమ్మం నేత్రాలయానికి మరణించిన అనంతరం ఇచ్చి తండ్రి కోరిక నెరవేర్చారు. నేడు కృష్ణమూర్తి దశదిన కార్యక్రమాలు ఆయన స్వగ్రామమైన గంగారంలో నిర్వహించడానికి కుటుంబీకులు ఏర్పాటు చేశారు.

# సామినేని నాగమణి మృతి బాధాకరం

### మాజీ మంత్రి పువ్వాడ దిగ్భ్రాంతి

*క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*

జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి మృతి బాధాకరమని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఖమ్మంలో నివాసం ఉంటున్న ఆమెగుండెపోటుకు గురై మృతి చెందారు, మృతదేహాన్ని ముదిగొండ మండలం మేడేపల్లి స్వగ్రామానికి తరలించారు, సమాచారం



తెలుసుకున్న వెంటనే అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఈ సందర్భంగా మృతురాలి భర్త హరిప్రసాదు ను భుజం తట్టి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తూ కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు, గతంలో హరిప్రసాద్ ఖమ్మంవిజయ డైరీ చైర్మన్ గా పనిచేసిన హాయంలో డైరీ అభివృద్ధికి రైతుల పట్ల మంచి సంబంధాలు కలిగిన వారని గుర్తు చేసుకున్నారు, నాగమణి మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే ఆయన అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి కడసారి వీడ్కోలు పలికారు

# తొర్రూరు వార్త

## ఫంక్షన్ హాల్ ప్రారంభం

*నెల్లికుదురు, ప్రభాతవార్త*



మండల కేంద్రం నెల్లికుదురు కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వేముల బాబ్జి కి చెందిన ఖివి.బిఖిఫంక్షన్ హాల్ ఆదివారం ప్రారంభించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ తదితరులు వేర్వేరుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ బాబ్జిసుజాత దంపతులు కుటుంబం నిర్వహించిన సత్యనారాయణ వ్రతకల్పంలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ..పలు గ్రామాలకు కేంద్రంగా ఉన్న నెల్లికుదురులో ప్రజావసరాల ను గుర్తించి ఫంక్షన్ హాల్ అందుబాటులోకి తేవడం తేవడం సంతోషదాయకం అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మృతి

*నెల్లికుదురు, ప్రభాతవార్త*

చికిత్స పొందుతూ వ్యక్తి కన్నుమూసిన చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని నైనాల గ్రామానికి చెందిన తిరుమలలో నరేష్(35) హనుమకొండలో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. మద్యం కు బానిసై ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన సొంత ఊరు నైనాలకు వచ్చాడు. ఈ నెల 12న, తన వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి వాంతులు చేసుకుంటుండగా మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 22న(శనివారం) కన్నుమూశాడు. నరేష్ కు భార్య ఓ కూతురు ఓ కుమారుడు ఉన్నారు. భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుత్ అధికారులు జర ఇటువైపు చూడండి

### -వేలాడుతున్న తీగెలతో పొంచిఉన్న ప్రమాదం

*చిన్నగూడూరు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:*

మండలంలోని మన్నెగూడెం గ్రామశివారు పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కరెంట్ తీగలు వేలాడుతూ భూమికి తగిలేలా ఉన్నాయి. ఇలా ఉండడంతో రాత్రి సమయంలో రైతులు పొలానికి వెళ్లాలంటే భయపడుతున్నారు. అసలే ఎండాకాలం వస్తుండడంతో పశువులను మేతకు వదిలిపెట్టే సమయంలో విద్యుత్ తీగెలు ఇలా ఉంటే పశువులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచెను ఏర్పాటు చేసి విద్యుత్ తీగలను క్రిందికి వేలాడకుండా ఎత్తులో ఉండేలా చూడాలని వేడుకుంటున్నారు. ప్రమాధాలు జరుగకముందే జాగ్రత్తపడితే బాగుంటుందని రైతులు విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు.



# మహాశివరాత్రికి శివుని గుడి ముస్తాబు

## నేటి నుండి ఉత్సవాలు ప్రారంభం

## 26న శివపార్వతుల కళ్యాణోత్సవం

*గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం ముస్తాబవుతోంది. సుమారు 1200 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ అతిపురాతన శివాలయంలో లింగాకారంలోనే కాకుండా శివపార్వతులు విగ్రహాల రూపంలో కూడా దర్శనమివ్వడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆది దంపతుల కళ్యాణోత్సవం నేపథ్యంలో జరుపుకునే మహాశివరాత్రి వేడుకలను ఇక్కడ కూడా ప్రతియేటా ఘనంగా నిర్వహించడం ఇటీవలి రెండు దశాబ్దాల కాలంగా కొనసాగుతూ వస్తున్నది. దైవ సంకల్ప బలంతో ఎప్పటికప్పుడు ఈ ఆలయంలో ఉత్సవాలు విజయవంతంగా పూర్తికావడం, భక్తులు శివనామస్మరణలో మునిగితేలడం ప్రతియేటా జరగుతునే ఉంది. ఈ క్రమంలో ఈసారి మహాశివరాత్రి వేడుకలను కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆలయ కమిటీ వారి పిలుపుకు స్పందిస్తున్న భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయడంలో భాగస్వాములయేందుకు ముందుకొస్తున్నారు. ఈ తంతు వారం రోజులుగా కొనసాగుతుండగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాల కార్యాచరణను నిర్ణయించి కమిటీవారు ఆ కార్యక్రమాల వివరాలను కరపత్రాల రూపంలో ఆదివారం విడుదల చేసారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించే పనిలో నిమగ్నమైపోయారు. ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినం ఉండగా అదేరోజు రాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. మూడు రోజుల కార్యక్రమాలు శివయ్యకు ప్రీతిపాత్రమైన దినం సోమవవారం రోజు ఈనెల 24 నుండి ప్రారంభమవుతుండగా తొలిరోజు తెల్లవారుజాము నుండే సుప్రభాత సేవతో మొదలు పెట్టి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశనం, అంకురార్పణ, యాగశాలలో అగ్నిప్రతిష్టాపన, రుద్రహోమాలు నిర్వహించనున్నారు. ఆ తెల్లవారి 25న ఉదయం నుండి శైవతారాధ్యసేవ, అభిషేకాలు, రుద్ర, చండి, నవగ్రహ, యోగినీ భైరవ హోమాలు కొనసాగనున్నాయి. ఇక ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినం నాడు వేకువజామునుండే భక్తులకు సర్వదర్శనం, హోమాలు, అభిషేకాలు నిర్వహించి అదేరోజు రాత్రి 8 గంటలకు ఆలయ ప్రాంగణంలోని మండపంపై శివపార్వతుల కళ్యాణమహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుక తర్వాత ఆలయ కాపరి వీరభద్రహెచ్చరిక, లింగోద్భవ వేడుక, రుద్రాభిషేకాలు అర్ధఆర్ధరాత్రి వరకు కొనసాగుతాయి. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో భక్తులు జాగరణ చేస్తారు. ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్నవారికి కృతజ్ఞతలు తెలుపుతున్న కమిటీ ప్రతినిధులు ఇంకా భాగస్వాములు కావడానికి ముందుకు రావాలని,



అదేవిధంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్దెత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు.






# ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి గాయాలు

*కొత్తగూడ ఫిబ్రవరి 23 ప్రభాతవా ర్త*

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు గాయాలను సంఘటన మండలంలోని ఈశ్వరం క్రాస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. బాటసారి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లింగాల భరత్ అనే వ్యక్తి కొత్తగూడెం నుండి ఓట్ల వెళుతుండగా ఈశ్వర గూడెం క్రాస్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో తీవ్ర గాయాలు అయ్యాయని వెంటనే 108 చికిత్స నిమిత్తం నర్సంపేట ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మంత్రి సీతక్క తనయుడు సూర్య హెచ్చరిక

*కొత్తగూడ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

మంత్రి డా. ధనసరి సీతక్క పేరు వాడుతూ వినియోగిస్తూ అసాంఘిక చర్యలకు పాల్పడితే సహించేది లేదని రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య వాట్సాప్ ద్వారా ఆదివారం హెచ్చరించారు. ఈమధ్య సోషల్ మీడియా మాధ్యమాలలో మంత్రి దనసరి సీతక్క పేరుని వాడుకుంటూ కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. అలాంటి అపరిచిత వ్యక్తులు తమ పేరు ను తరచూ వాడుకుంటూ సోషల్ మీడియా మధ్యమా లో ప్రచారం చేస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ధనసరి కుటుంబానికి లక్షలాది మంది అభిమానులు ఉన్నప్పటికీ అవి ప్రజా సేవలకు మాత్రమే అంకితం కావాలి తప్ప అసాంఘిక కార్యకలాపాలకు వాడితే వాడినట్లు తెలిసిన కఠిన చర్యలు తప్పవని సీతక్క పేరు గానీ.. సూర్య పేరు గానీ చెప్పుకొని సెటిల్మెం ట్లు జరిపితే కఠిన చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు. తమ పేరు వాడుతూ సోషల్ మీడియాలో హల్చల్ చేసే వ్యక్తికి తమకు ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. మరోసారి ఇలాంటి ఆగడాలకు పాల్పడుతూ ప్రజల ముందుకు వస్తే తరిమి కొట్టాలని సూర్య అభిమానులు పిలుపునిచ్చారు



# లోపపోషణ నివారణకు ఇప్పపువ్వు లడ్డు

## గంగారం మండలంలో యూనిట్ ఆలోచన

## సిడిపిఓ నిలోఫర్అజ్మీ

*గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

రక్తహీనతతో భాధపడుతున్నవారికి, లోప పోషణ ఇబ్బందులకు గురవుతున్నవారికి ఇప్పపువ్వు లడ్డు ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నిలోఫర్అజ్మీ అన్నారు. తమ ప్రాజెక్టు పరిధిలోని గంగారం మండలం నీతిఅయోగ్ కింద ఎంపిక చేసిన ఆకాంక్షిత మండలాల్లో ఒకటని, ఆ మండలంలోని పొదుపు సంఘాల మహిళల సహకారంతో అక్కడ ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఈమేరకు జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఓల సూచన మేరకు ఆ దిశగా ముందడుగు వేసేందుకు ప్రయత్నిస్తున్నామని అందులో భాగంగా ప్రస్తుతం ఇప్పపువ్వులడ్డు తయారు చేసి వసతిగృహాల విద్యార్థులకు అందజేస్తున్న ఉట్నూరు ఐటిడిఎ ప్రాజెక్టు ప్రాంతానికి వెళ్లి లడ్డు తయారి ప్రక్రియను పరిశీలించినట్లు సిడిపిఓ తెలిపారు. గంగారం మండలానికి చెందిన కొంతమంది పొదుపు సంఘాల మహిళలను తీసుకొని ఈనెల 21 నుండి రెండు రోజుల పాటు ఉట్నూరు ఐటిడిఎ ప్రాంతంలో పర్యటించి రావడం జరిగిందన్నారు. ఎన్నో పోషకాల గనిగా ఉన్న ఇప్పపువ్వుతో తయారు చేసిన లడ్డులు రక్తహీనతతో భాధపడుతున్నవారు తింటే మంచి ఫలితం ఉంటుందన్నారు. ఉట్నూరు ప్రాంతంలో గత ఐదారేళ్లుగా ఈ ఇప్పపువ్వు లడ్డూను తయారు చేసి ఆశ్రమపాఠశాలలు, గురుకులాల విద్యార్థుల కొరకు అందజేస్తున్నారని తెలిపారు. ఇప్పపువ్వుతో లడ్డూ చేసే విధానాన్ని పూర్తిగా పరిశీలించడం జరిగిందని, పొదుపు సంఘాల మహిళలకు కూడా అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు. ఇప్పపువ్వును విరివిగా సేకరించే గంగారం మండలంలో కూడా ఇప్పపువ్వు లడ్డు తయారీ చేసేందుకు త్వరలో ఒక యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులు ఆలోచిస్తున్నారని తెలిపారు. నీతి అయోగ్ కింద ఆకాంక్షిత (ఆస్పిరేషన్ బ్లాక్) మండలంగా ఉన్న గంగారం మండలంలో 7 రకాల స్కీముల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యం, పోషణలో తలెత్తే లోపాలను సరిచేయడానికి 42 ఇండికేటర్స్‌ను అనుసరించడం జరుగుతున్నదని, లోపపోషణ నివారణ కొరకు స్థానికంగా లభించే వనరులతో పోషకాహారాన్ని తయారు చేసుకోవడంలో ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా గంగారం మండంలో ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్ ఏర్పాటుకు రూపకల్పన జరుగుతున్నదన్నారు. తమ ఉట్నూరు పర్యటనలో తనతోపాటు మండలం నుండి ఐటిడిఎ, ఐకెపి, వైద్యశాఖ అధికారులు, క్రాంతి, వసుంధర పొదుపు సంఘాల మహిళలు భాగస్వాములైనట్లు సిడిపిఓ తెలిపారు.





# అంబులెన్స్‌లో ప్రసవం

*గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

ప్రసవం కొరకు ఒక నిండు గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో పురుటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బందే తమ ప్రతిభతో ఆమెకు సుఖ ప్రసవం చేయించిన సంఘటన తెలిసింది. గూడూరుకు చెందిన 108 అంబులెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతానికి చెందిన నాగమ్మ అనే గర్భిణిని ప్రసవం కొరకు వరంగల్ సికెఎం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని ధర్మారం వద్ద ఆమెకు పురుటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌కు చెందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషన్ పసునూరి శ్రీనివాస్ సాధారణ ప్రసవం చేయించాడని, పైలట్ శ్రీకాంత్ అతనికి సహకరించాడని 108 సిబ్బంది హనుమంతు తెలిపారు. ప్రసవం తర్వాత తల్లి బిడ్డలను సికెఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# వీరభద్రస్వామి జాతరకు సర్వం సిద్ధం

## -ముస్తాబైన ఆలయం

<u>కురవి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:</u>

భక్తులు కోరిన కొర్కెలు తీర్చే కొంగుబంగారం కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి అని భక్తుల ప్రగాఢ నమ్మకం. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**కురవి క్షేత్ర మహాత్యం:** ఉమ్మడివరంగల్ జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ మహబూబాబాద్ జిల్లాకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో మహబూబాబాద్-మరిపెడ జాతీయ ప్రదాన రహదారిపై పెద్దచెరువును అనుకొని కురవి గ్రామం కలదు. మండలకేంద్రం నందు వెలసి ఉన్న భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయం, ఉప ఆలయాలు అయిన శివాలయాలు, నాగేంద్రస్వామి ఆలయాలు కలవు. 850సంవత్సరంలో వెంగి రాజదానిగా చేసుకొని పాలించు చాలిక్యుల సామంతులైన రాష్ట్రకుట రాజైన భీమరాజు కురవి నగరంను రాజదానిగా చేసుకొని పాలించేవారు. కురవి అనగా గోరింటాకు లేదా ఎరుపు అని అర్థం. వీరభద్రస్వామి ఆలయం కూడా బీమరాజు నిర్మించినట్లు ప్రతితి. ఇతని తర్వాత కాకతీయుల స్వతంత్ర రాజు ఒకటవ బేతరాజు ఆలయ జీర్ణోద్దారణ గావించినట్లు అనంతరం రెండవ బేతరాజు కురవికి ఆనుకొని ఉన్న పెద్దచెరువు తటాకం త్రవ్వినట్లు ప్రతీతి. కోరిన కోర్కెలు తీర్చే కురవి వీరన్న, భక్తుల కోర్కెలు తీర్చే ఆపద్బాంవుడు, సంతాన ప్రదాత శ్రీ భద్రకాళిసమేత వీరభద్రస్వామిగా కొలువై ఉన్నాడు. ఆలయంలో స్వామివారు పదమటిముఖమై, దశహస్తుడై, రౌద్రపరాక్రమంతో భక్తులకు దర్శనమిస్తాడు. స్వామివారి దక్షిణహస్తంలోని ఒక హస్తంలో ఖడ్గం, రెండవ హస్తం త్రిశూలం, మూడవ హస్తంలో పుష్పం, నాల్గవ హస్తంలో ఖడ్గం దర్శనమిస్తాయి. అదేవిధంగా స్వామివారికి



సమాంతరంగా ఇరువైపులా లింగాకారంలో పరమశివుడు దర్శనమిస్తాడు. స్వామివారికి ఎడమవైపు చతుర్భుజము కలిగి శ్రీ భద్రకాళి అమ్మవారు ఉండగా అమ్మవారికి కుడవైపున మొదటి హస్తం త్రిశూలం, రెండవ హస్తంలో స్వల్పసిద్ధితో హృదయాన్ని స్పందింపచేయు నట్లుగా సదా అభయమిస్తూ వామహస్తములలో మొదటి హస్తంలో పద్మము, రెండవ హస్తములో భువిని శాశ్వతంగా నిలుపుమని ఆశీర్వదించినట్లు దర్శనమిస్తుంది. ఆలయానికి దక్షినదిక్కున శ్రీభద్రకాళి అమ్మవారు స్వయంభుగా వెలసి భక్తుల కోర్కెలు తీర్చి పూజలు అందుకుంటున్నారు.



**మహాశివరాత్రి విశేషాలు:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 25న ఉదయం 9గంటలకు పసుపు, కుంకుమలు, సాయంత్రం 7గంటలకు గణపతి పూజా, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, కంకణ ధారణ, దీక్షాధారణ, అంకురారోపణ, అఖండ దీపారాధన, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, ద్వజారోహణం, రాత్రి 10గంటలకు బసవముద్ద, ఈ నెల 26న ఉదయం 4గంటలకు స్వామివారి దర్శనం, స్వామివారి పూర్ణాభిషేకం, పాదాభిషేకం, శివాలయంలో ఉదయం 5గంటల నుండి రాత్రి 12గంటల వరకు పార్వతి రామలింగేశ్వరసస్వామి వారికి అభిషేకాలు, సాయంత్ర 7గంటలకు గ్రామసేవ, ఎదురుకోలు, రాత్రి 12.30గంటలకు భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణం, 27, 28న అభిషేకాలు, నిత్యపాసన, బలిహరణ, సాయంత్రం హోమం, గ్రామ సేవ, మార్చి 1న అభిషేకాలు, కురవి పెద్దచెరువులో తెప్పోత్సవం, 3న రథోత్సవం, 4న పూర్ణాహుతి, బండ్లు తిరుగుట, పారువేట, 5న దీపోత్సవం, వసంతోత్సవం, త్రిశూల స్నానం, ఏకాంత సేవ, నాగవెల్లి, 6న స్వామివారి పవళింపు సేవ, 10న పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, 12న పూర్ణాభిషేకాలు, స్వామివారి అలంకరణ, పదహారు రోజుల పండుగ కార్యక్రమాలతో జాతర ముగుస్తుంది. ఈ మేరకు ఆలయాన్ని విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు. జాతరకు సంబందించి భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

**-జాతరకు ఏర్పాట్లు పూర్తి:** భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి జాతరకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, ఈవో సత్యనారాయణలు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మంచినీటి వసతి, క్యూలైన్ల ఏర్పాటు, ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేశామన్నారు. పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విఐపి దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు వారు తెలిపారు.



# అసంఘటిత కార్మికుల, సంఘటిత కార్మికుల ఆకలి కేకలు

## కార్మికుల హక్కుల గర్జన

## ఫిబ్రవరి 27 న చలో ఇందిరాపార్క్

## తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చిలుముల సుజాత

<u>బాలసముద్రం ప్రభాతవార్త :</u>

తెలంగాణ వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూశామని కానీ మాకు నిరాశ మిగిలిందని తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చిలుముల సుజాత అన్నారు. 80 శాతం కటిక దరిద్రం లో ఉండి మా పిల్లల్ని ఉన్నతులుగా చూడాలని పొట్ట చేత పట్టుకొని వివిధ ప్రాంతాల నుండి పట్నం వచ్చామని, మీరు మూడు ఎకరాల భూమి డబ్బులు బెడ్ రూమ్ కట్టిస్తామంటే తిరిగి పల్లెకు పోయినామని అన్నారు. రైతుబంధు 10 ఎకరాల నుండి అరగంట వరకు పరిమితం చేయాలని మరియు రైతు బీమా ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, తెలంగాణ కార్మిక సమాఖ్య డిమాండ్ చేస్తుందని అన్నారు. కార్మికులంతా ఒకరోజు పని చేయకుంటే దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతుందని, దీనిని ప్రభుత్వాలు గుర్తించాలి అని అన్నారు. ఏర్పడ్డ తెలంగాణ బంగారు తెలంగాణ కావాలంటే అన్ని ప్రభుత్వ శాఖలలో ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, అప్పుడు మాత్రమే తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల త్యాగం ఫలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో శ్వేత పత్రం ద్వారా తెలియజేసి వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ కార్మిక సమాఖ్య డిమాండ్ చేస్తుందని చిలుముల సుజాత అన్నారు. కాంట్రాక్టర్లు, బిల్డర్స్ దగ్గర పనిచేసే కూలీలకు, అలాగే రోడ్లపై పండ్లు, కూరగాయలు, పూలు అమ్ముకునే చిరు వ్యాపారులను గుర్తించి వారికి లేబర్ కార్డు ఇప్పించి వారికి ఈఎస్ఐ, పిఎఫ్ వర్సింపజేయాలని తెలంగాణ కార్మిక సమాఖ్య డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ క్రింది డిమాండ్ ల సాధన కోసం ఈ నెల ఫిబ్రవరి 27న చలో ఇందిరా పార్కు కి అధిక సంఖ్యలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు రావాలని అలాగే ఈ క్రింది డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిశీలించి అమలు చేయాలని అన్నారు. అన్ని రంగాలలో పనిచేయు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇచ్చి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం వర్తింపజేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని , విద్యా వైద్యాన్ని ప్రభుత్వ ఉచితంగా అందించాలని, పేద కార్మికులకు 200 గజాల ఇల్లు నిర్మించి ఇవ్వాలని, గ్రామీణ పేదలకు మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని, ప్రైవేట్ కంపెనీలో పని చేయు కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వాలని, విద్యావంతులైన నిరుద్యోగులకు అర్హత కలిగిన కార్మికులకు అన్ని కార్పొరేషన్ల ద్వారా పది లక్షల రూపాయల రుణం సొంత పూచికతపై మంజూరు చేయాలని, ప్రమాదవశాత్తు ఏ కార్మికుడైన చనిపోతే వెంటనే ఇరవై ఐదు లక్షల రూపాయల ఎక్స్‌షియా ఇవ్వాలని, వికలాంగులైన కార్మికులకు 10 లక్షల రూపాయల రుణ సౌకర్యం కలిగించాలని. పారిశుద్ధ్య కార్మికులను, వాటర్ డిపార్ట్మెంట్ కార్మికులు మరియు విద్యా శాఖలో పనిచేస్తున్న కార్మికులను పర్మిట్ చేయాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న భూములు తెలంగాణలో అర్హులైన పేదలకు ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిండిన అర్హులైన కార్మికులందరికీ కార్మిక శాఖ ద్వారా నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక శాఖ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించి కార్మికులందరికీ ఆర్థిక సహాయం అందించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 27న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద కార్మికుల హక్కుల గర్జన జరుగుతుందని దానికి బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకులు, రైతులు అధిక సంఖ్యలో వచ్చి గర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చిలుముల సుజాత పిలుపునిచ్చారు.



# ప్రశాంతంగా గురుకులాల ప్రవేశ పరీక్ష

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

<u>జనగామ టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :</u>



సాంఘిక సంక్షేమ గురుకులాలలో విద్యార్థులు చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధితశాఖ అధికారి విక్రమ్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష ఆదేశాలతో గురుకులాల ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లాలో గురుకులాలలో ప్రవేశం కొరకు 6,7,8,9 తరగతులలో విద్యార్థుల ఎంపిక కొరకు 9 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గురుకులంలో చేరేందుకు 1865మంది దరఖాస్తు చేసుకోగా అందులో 14మంది దరఖాస్తులు రిజెక్ట్ అయినట్లు, 51మంది విద్యార్థులు గైరుహాజరు అయినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవేశాల కొరకు జనగామ జిల్లాలో 9కేంద్రలు ఏర్పాటు చేయగా జనగామ మున్సిపల్ పరిధిలో 3, బచ్చన్నపేట మండలంలో 2, కరుణపురంలో 2 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేశారు. కొడకండ్ల లో 1, జాఫర్‌గడ్‌లో 1, పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు. ఈగురుకులంలో చేరేందుకు ప్రవేశ పరీక్షలకు 1800మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 97శాతం హాజరు నమోదైనట్లు వివరించారు.

# నేటి ప్రజావాణి రద్దు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

<u>ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో</u>



నేడు సోమవారం జరుగనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, జిల్లా యంత్రాంగం ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం తాత్కాలిక రద్దును ప్రజలు గమనించాలని ఆయన సూచించారు.

# పోలీసుల ధాదృత్వం

## ఆ పోలీసే పరీక్షకు ఆలస్యం అయితే క్షమించేది లేదు

## ఆ పోలి సే పరీక్ష రాయడానికి భయపడితే బుజ్జ గించేది

<u>హన్మకొండ బ్యూరో. ఫిబ్రవరి 23 (ప్రభాత వార్త)</u>



హన్మకొండ జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల 6నుండి 9 వరకు ప్రవేశ పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయడానికి భయపడుతున్న విద్యార్థులను బుజ్జగించి పరీక్ష కేంద్రాలకు పంపుతు పోలీసుల దాదృత్వం చాటుకున్నారు. లోపలికి పోను... భయమేస్తోందని మారం చేసిన బాలుడు కి ధైర్యం చెప్పిన పరీక్ష కేంద్రంలోకి పంపిన పోలీస్ లు అందరినీ ఆకట్టుకుంది. నాకు భయం వేస్తోంది పరీక్ష పోను అని పరీక్షా కేంద్రం వద్ద మారం చేసిన బాలుడుని పోలీసులు బుజ్జగించి ధైర్యం చెప్పి పరీక్షా కేంద్రంలోకి పంపిన సంఘటనహన్మకొండ లో చర్చకు తావిచ్చింది.. వివరాల్లోకి వేళితే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి తొమ్మిదవ తరగతుల్లో ప్రవేశాలకు ఆదివారం జరుగుతున్న అర్హత పరీక్ష నిర్వహిస్తున్న వేళ పలివేల్పుల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ పాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసేందుకు తండ్రితో వచ్చిన ఓ విద్యార్థి నేను లోపలికి పోను నాకు భయం వేస్తోందని మారం చేస్తున్న బాలుడిని అప్పుడే బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పరీక్షా కేంద్రానికి వచ్చిన హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, అక్కడే విధులు నిర్వహిస్తున్న కేయుసి ఇన్స్ స్పెక్టర్ రవికుమార్ అ విద్యార్థిని బుజ్జగించి ధైర్యం చెప్పి పరీక్షా కేంద్రంలోకి పంపించారు. సదరు విద్యార్థిని పరీక్ష రాసేందుకు పోలీసులు చూపిన చోరవ పరీక్షా కేంద్రం వద్ద వున్న విద్యార్థుల తల్లిదండ్రుల మనస్సుల్లో ఈ సంఘటనతో పోలీసులపై గౌరవం మరింత పెరిగింది.